RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 318 శుక్రవారం 20 - 06 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## బనకచర్ల ప్రాజెక్టుపై

# అభ్యంతరాలు




సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారు

పాటిల్ ను కలిసిన రేవంత్,

ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఇద్దరు సీఎంలతో మీటింగ్

ఏర్పాటు చేస్తానన్న కేంద్ర మంత్రి

## మేర మెట్రో ఫేజ్-2కు సీఎం ప్రతిపాదన




ఇతర శాఖల అనుమతులు ఇప్పించాలని రేవంత్ రెడ్డి అభ్యర్థన

హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతివ్వాలని కేంద్రానికి సీఎం విజ్ఞప్తి

కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి భేటీ

76.4 కి.మీ. మేర మెట్రో ఫేజ్-2 ప్రతిపాదన

రూ.24,269 కోట్ల ప్రాజెక్టు, కేంద్రంతో కలిసి చేపట్టేందుకు రాష్ట్రం సిద్ధం

సవరించిన డీపీఆర్ సమర్పించామని కేంద్ర మంత్రికి వివరణ

## 'గోదావరి-బనకచర్ల'పై

# త్వరలో ఇద్దరు సీఎంల భేటీ

- దిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి
- సీఎం వెంట మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు
- కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్‌ను కలిసిన ముఖ్యమంత్రి బృందం
- బనకచర్ల చట్ట వ్యతిరేకమైన ప్రాజెక్టు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు




కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్? పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి బృందం దిల్లీలో భేటీ అయింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి బృందం అభ్యంతరాలు తెలిపింది. సీఎం రేవంత్ వెంట మంత్రి ఉత్తమ్ కుమార్, ఇరిగేషన్ విభాగానికి చెందిన అధికారులు వెళ్లారు. అలాగే ఇంగ్లాండ్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్‌ను సీఎం రేవంత్ కలవనున్నారు. ఇవాళ ఉదయం సీఎం రేవంత్ రెడ్డి దిల్లీ చేరుకున్నారు.కేంద్ర మంత్రితో భేటీ అనంతరం రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడారు. బనకచర్ల చట్ట వ్యతిరేకమైన ప్రాజెక్టు అని వివరించారు. అతి త్వరలో ఇద్దరు సీఎంల - మిగతా 2 లో

## రాజకీయం చేస్తే

# వదిలిపెట్టను

- రాజకీయం చేస్తే వదిలిపెట్టను తాట తీస్తా
- జగన్‌పై సీఎం చంద్రబాబు ఫైర్
- వైఎస్ జగన్ పల్నాడు జిల్లా పర్యటనపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- పర్యటన అనుమతులను ఉల్లంఘించి ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారని ఆగ్రహం
- హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపారు
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది




గత ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలపై చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి గురించి ప్రజలు ఆలోచించాలని సూచించారు. అలానే పల్నాడు జిల్లాలో జగన్ పర్యటన అనుమ తులను ఉల్లంఘించారని ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారని అన్నారు. హింసను ప్రోత్సహించి పోలీస ులపై నిందలు - మిగతా 2 లో

# అభివృద్ధికి చిరునామాగా మారుస్తాం

- చిత్తశుద్ధితో పని చేస్తున్నాం
- ఏపీని అభివృద్ధికి చిరునామాగా మారుస్తాం
- ఏడాది పాలనపై ప్రగతి నివేదిక విడుదల చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- సీఎం చంద్రబాబు అనుభవం, దూరదృష్టి నాయకుని పాలనలో రాష్ట్రం ముందుకెళ్తోందని వెల్లడి



గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి ఏడాదిగా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై పవన్ కల్యాణ్ ప్రగతి నివేదిక విడుదల - మిగతా 2 లో

## తమ ప్రభుత్వంలో ఎవరిపైనా

# కక్షసాధింపులు ఉండవు

- చట్టప్రకారం అందరికీ శిక్ష పడేలా చేస్తామని హెచ్చరిక
- రాష్ట్రంలో సుపరిపాలన కోసం ప్రజలు తమకు అధికారం ఇచ్చారని.. వ్యక్తిగత కక్షసాధింపుల కోసం కాదు
- మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న కేసుల విచారణ కొనసాగుతోంది
- ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం



తమ ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. చట్టప్రకారం అందరికీ శిక్ష పడేలా చేస్తామని హెచ్చరించారు. తప్పు చేసిన వారి పేర్లన్నీ రెడ్ బుక్‌లో ఉన్నాయని నారా లోకేష్ చెప్పారు.జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. తప్పు చేసిన వారిని ఎవరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న కేసుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు అధికారం తమకు ఇచ్చింది జగన్, ప్రతిపక్ష నేతలపైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటానికి కాదని స్పష్టం చేశారు. చట్టప్రకారం అందరికీ శిక్షపడేలా చేస్తామని హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవని స్పష్టం చేశారు.ఢిల్లీలో మీడియాతో నారా లోకేష్ చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో సుపరిపాలన కోసం ప్రజలు తమకు అధికారం - మిగతా 2 లో

# షర్మిల ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై స్పందించిన జగన్




- తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ ఏపీలోనూ కలకలం
- తన ఫోన్, భర్త ఫోన్ ట్యాప్ చేశారని షర్మిల ఆరోపణ
- తనకు సంబంధం లేదన్న జగన్

తెలంగాణలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌లోనూ రాజకీయ వేడిని రాజేస్తోంది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన ఆరోపణలు ఈ వివాదాన్ని మరింత తీవ్రతరం చేశాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది వాస్తవమేనని, ఆ సమాచారాన్ని కేసీఆర్, జగన్ పంచుకున్నారని షర్మిల ఆరోపించారు. తన ఫోన్‌తో పాటు, తన భర్త ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ ఆరోపణలపై జగన్ తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో తొలిసారిగా స్పందించారు. షర్మిల ఫోన్ ను ట్యాపింగ్ చేశారో లేదో తనకు తెలియదని ఆయన అన్నారు. గతంలో షర్మిల తెలంగాణ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారని చెప్పారు. తనకు తెలంగాణ వ్యవహారాలతో సంబంధం లేదని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ తో తనకు సంబంధం లేదని చెప్పారు.

# అమెరికాకు రష్యా వార్నింగ్




'ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధంలోకి తలదూరిస్తే తీవ్ర పరిణామాలు'

ఇరాన్‌లోని బుషెహ్ర్ అణు విద్యుత్ ప్లాంటులో రష్యా నిపుణులు

అణు కర్మాగారాలు దెబ్బతింటుంటే అంతర్జాతీయ సమాజం ఏమైపోయిందని ప్రశ్న

ఫుకుషిమా ఉదంతం గురించి చదువుకోవాలని హితవు

# ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్

సర్ గంగారామ్ ఆస్పత్రి నుంచి సోనియా గాంధీ డిశ్చార్జ్

నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం

ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఆదివారం ఆస్పత్రిలో చేరారు

రాహుల్ గాంధీ పుట్టిన రోజున సోనియా డిశ్చార్జ్ కావడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం




## భారత్‌లో ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి

- మాతృభాష మాట్లాడటంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కీలక కామెంట్స్
- మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న అమిత్ షా
- సగం కాల్చిన విదేశీ భాషల ద్వారా సంపూర్ణ భారతదేశం అనే భావనను ఊహించలేవం
- "మేన్ బూంద్ స్వయం ఖుద్ సాగర్ హూన్' పుస్తక ఆవిష్కరణ



## మొదటిపేజీ తరువాయి

# బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు




ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పునర్విభజన చట్టానికి విరుద్ధమని పేర్కొంటూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. త్వరలోనే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పారని వెల్లడించారు.

# అభివృద్ధికి చిరునామాగా మారుస్తాం



చేశారు. ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలబడిన ప్రతిఒక్కరికీ, అలానే రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు పవన్ తెలిపారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చేవారిలో విశ్వాసం నింపామని అలానే కేంద్ర ప్రభుత్వం కూడా అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలుస్తోందని పవన్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు అనుభవం, దూరదృష్టి నాయకుని పాలనలో రాష్ట్రం ముందుకెళ్తోందని అన్నారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

# భారత్‌లో ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి



మాతృభాష మాట్లాడటంపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా కీలక కామెంట్స్ చేశారు. భారత్‌లో ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజ నిర్మాణం ఎంతో దూరం లేదని, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. దిల్లీలో మాజీ అధికారి అశుతోష్ అగ్నిహెూత్రి రాసిన "మేన్ బూంద్ స్వయం ఖుద్ సాగర్ హూన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన అమిత్‌షా భారతదేశ భాషా వారసత్వాన్ని తిరిగి పొంది, మాతృభాషల పట్ల గర్వంతో ప్రపంచాన్ని నడిపించాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు.భారత్‌లో ఉన్న అనేక భాషలే భారతీయ సంస్కృతికి ఆభరణాలని తెలిపారు. సగం కాల్చిన విదేశీ భాషల ద్వారా సంపూర్ణ భారతదేశం అనే భావనను ఊహించలేమన్న కేంద్రహెూంమంత్రి మన భాషలు లేకుంటే మనం భారతీయులుగా ఉండటం మానేస్తామని వివరించారు. 2047 నాటికి ప్రపంచంలో భారత్ శిఖరాగ్ర స్థానంలో ఉంటుందన్న అమిత్‌షా.. ఆ ప్రయాణంలో భాషలూ ప్రధానపాత్ర పోషిస్తాయని వివరించారు.

# ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్



కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉంది. దీంతో ఆమెను సర్ గంగారామ్ ఆస్పత్రి వైద్యులు డిశ్చార్జ్ చేశారు. డాక్టర్ల పర్యవేక్షణలో సోనియా, గురువారం నుంచి ప్రత్యేక ఆహార ప్రణాళికను అనుసరిస్తున్నారు. తల్లిని తీసుకెళ్లడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆస్పత్రికి వచ్చారు. వైద్యులతో మాట్లాడి తల్లిని తీసుకెళ్లారు.ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో ఆదివారం చేరారు సోనియాగాంధీ. గ్యాస్ట్రో విభాగంలో ఆమెకు వైద్యులు చికిత్స అందించారు. ఆ తర్వాత సోనియా ఆరోగ్యం నిలకడగా ఉందని ఇటీవల ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ వెల్లడించారు. వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ సమిరాన్ నంది పర్యవేక్షణలో ఆమెకు చికిత్స జరిగిందని చెప్పారు. ఆదివారం రాత్రి ఆమె ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించడంతో ఆస్పత్రిలో చేర్పించినట్లు చెప్పారు.ఇప్పుడు గురువారం సోనియా డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించారు. అయితే రాహుల్ గాంధీ పుట్టిన రోజున సోనియా డిశ్చార్జ్ కావడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. కాగా, ఈ నెల 9న సోనియా సర్ గంగారామ్ ఆస్పత్రిలోనే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కొన్ని రోజుల క్రితం శిమ్లా పర్యటనలో ఉన్న ఆమెకు రక్తపోటు ఎక్కువ కావడంతో అక్కడ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. ప్రస్తుతం సోనియా రాజ్యసభ ఎంపీగా ఉన్నారు.

# 'గోదావరి-బనకచర్ల'పై త్వరలో ఇద్దరు సీఎంల భేటీ

మొదటిపేజీ తరువాయి

భేటీ ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ చెప్పారని అన్నారు. బనకచర్లపై రాష్ట్ర ప్రజల్లో, రైతుల్లో ఆందోళనలు ఉన్నాయని తెలిపారు. తమ ఆందోళనను పరిగణలోకి తీసుకుంటామని కేంద్రమంత్రి చెప్పారని వెల్లడించారు. కృష్ణా ట్రైబ్యునల్? తీర్పు త్వరగా వచ్చేలా చూడాలని కోరామని వివరించారు. ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ లింకుతో పెన్నా బేసిన్?కు నీరు తీసుకెళ్లొచ్చునని అన్నారు.ఇచ్చంపల్లి-సాగర్? లింకు అంశంపై చర్చకు సిద్ధమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. పలు రాష్ట్ర ప్రాజెక్టులు కేంద్రం అనుమతుల కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. ఏపీ ప్రాజెక్టులకే త్వరగా అనుమతులిస్తున్నారని కేంద్రమంత్రితో చెప్పామన్నారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు నిధులివ్వాలని కోరామని, రాష్ట్ర ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు చేయాలని కోరామని వివరించారు. పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క సారక్క, తుమ్మడిహట్టికి కేటాయింపులు కోరామని తెలిపారు.బనకచర్ల చట్ట వ్యతిరేకమైన ప్రాజెక్టు : పోలవరం-బనకచర్లపై తమకు ఉన్న ఆందోళనలను కేంద్రమంత్రికి చెప్పామని మంత్రి ఉత్తమ్?కుమార్? రెడ్డి అన్నారు. బనకచర్ల చట్ట వ్యతిరకేమైన ప్రాజెక్టు అని వివరించామన్నారు. ప్రాజెక్టుపై తెలంగాణ ప్రజల్లో, రైతుల్లో ఆందోళనలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఆందోళనలను పరిగణలోకి తీసుకుంటామని కేంద్రమంత్రి చెప్పారన్నారు. అనేక తెలంగాణ ప్రాజెక్టులు కేంద్రం అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయని పేర్కొన్నారు.గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు ఇస్తామని ఏపీ ప్రభుత్వం హామీ ఇవ్వాలన్నారు. కృష్ణా ట్రైబ్యునల్? తీర్పు త్వరగా వచ్చేలా చూడమని కోరామని



వివరించారు. ఇచ్చంపల్లి-నాగార్జునసాగర్ లింకు ప్రాజెక్టు ద్వారా పెన్నా బేసిన్?కు నీరు తీసుకెళ్లే అంశంపై చర్చకు సిద్ధమని చెప్పామని మంత్రి ఉత్తమ్?కుమార్? రెడ్డి స్పష్టం చేశారు.

# తమ ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవు



మొదటిపేజీ తరువాయి

ఇచ్చారని.. వ్యక్తిగత కక్షసాధింపుల కోసంకాదని మంత్రి నారా లోకేష్ అన్నారు. తప్పు చేసిన వారి పేర్లన్నీ రెడ్‌బుక్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కుటుంబసభ్యులతో కలవడం మరిచిపోలేనిదని చెప్పారు. క్రమశిక్షణతో ఉండాలని, ప్రకృతిని ప్రేమించాలని దేవాన్ష్‌కి ప్రధాని మోదీ చెప్పారని గుర్తుచేశారు. రెండు రోజులపాటు పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలిశానని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కి మంచి చేయాలన్న తపన వాళ్లందరిలో కనిపించిందని చెప్పారు మంత్రి నారా లోకేష్.రాజకీయాల్లో ఎలా ఎదగాలి, కార్యకర్తలతో ఎలా మెలగాలన్న విషయాలు మోదీ చాలా చక్కగా వివరించారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రధాని మోదీ సలహాలు, సూచనలను ఎప్పుడూ పాటిస్తానని చెప్పారు. ప్రధానితో దాదాపు రెండు గంటలకుపైగా జరిగిన సమావేశం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. ప్రధానితో జరిగిన సమావేశం తనకు మంచి ప్రేరణ కలిగించిందని తెలిపారు. ప్రతి మనిషి జీవితంలో కొన్ని పొరపాట్లు జరుగుతూ ఉంటాయని.. మనం మంచి హృదయంతో పని చేస్తే ప్రజలు వాటిని అర్థం చేసుకుంటారని ప్రధాని తనకు చెప్పారని గుర్తుచేశారు. మనం చేసే పనిలో ఉద్దేశం మంచిదైతే ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం ముఖ్యం కాదని.. ప్రజల హృదయాలకు దగ్గరయ్యే విధంగా వాటిని అమలు చేయడమే ముఖ్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.


**ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రులు తమకు హామీ ఇచ్చారని మంత్రి నారా లోకేష్ గుర్తుచేశారు. ఏపీలో విద్యారంగంలో చేపట్టబోయే సంస్కరణల గురించి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చాలా ఆసక్తి చూపించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ అధికారులతో కలిసి మరోసారి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. నైపుణ్యంతో కూడిన విద్యను ఆంధ్రప్రదేశ్‌లో అందించేందుకు బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌కి సంబంధించిన సంస్థతో చర్చలు జరిపామని వెల్లడించారు. తమ ప్రభుత్వంలో ఎమ్మెల్యేల పనితీరుపైన నివేదిక తయారు చేస్తున్నామని చెప్పారు. ఒక్కొక్క ఎమ్మెల్యేని పిలిచి వాళ్ల పనితీరుకు సంబంధించిన నివేదికను వాళ్లకు అందజేస్తామని అన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు తమ పనితీరును మార్చుకోవాల్సిన అవసరం ఉందని.. దానికోసం వారికి మూడు నెలల సమయం ఇస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

# రాజకీయం చేస్తే వదిలిపెట్టను

మొదటిపేజీ తరువాయి

మోపారని రాష్ట్రంలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని చంద్రబాబు ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ నేతలు చంపుతామంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారని సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరమని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడుతున్నారని మండిపడ్డారు. జగన్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుందని ప్రశ్నించారు. మీరు మారాలి లేకపోతే ప్రజలు మార్చాలని అన్నారు. తప్పుడు పనులతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తామంటే సరికాదని అన్నారు. రాజకీయం చేస్తే వదిలిపెట్టను తాట తీస్తానని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.ఏడాది క్రితం చనిపోతే ఇప్పుడు పరామర్శా: వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడని సీఎం తెలిపారు. కాని ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శ ఎంటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడకముందే ఆ వ్యక్తి చనిపోయాడని వెల్లడించారు. వైఎస్సార్సీపీ నేతల వాహనం ఢీ కొని ఓ వ్యక్తి చనిపోతే పట్టించుకోరాని నిసదీశారు. రాష్ట్రంలో రౌడీయిజం చేయాలని అందరికీ జగన్ మార్గదర్శనం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలా రెచ్చగొట్టే వారిపట్ల అప్రమత్తంగా లేకపోతే ప్రజలకే నష్టమని సూచించారు.ఏమైనా చేస్తాను మీరెవరు అడిగేందుకు అంటున్నారని ఇక్కడ ప్రజా చైతన్యం తప్ప మరో మార్గం లేదని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు కాని ఆ పెట్టుబడులను రాకుండా వైఎస్సార్సీపీ నేతలు అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాహితం కోసం రాజకీయాలు చేయాలి కాని నాశనం చేసేందుకు చేయకూడదని సీఎం చంద్రబాబు




హితవుపలికారు.జగన్ తన పర్యటనలతో సమాజంలో గంజాయి బ్యాచ్‌లు, అత్యాచారాలు, హత్యలు చేసే వాళ్లు, రౌడీలనే హీరోలుగా చూపేట్టే పరిస్థితి తెస్తున్నారు. ఇలాంటి పరిణామాలు మంచిది కాదని చెప్పిన వాళ్లపైకి ఓ పద్ధతి ప్రకారం విష ప్రచారం చేస్తున్నారు. ఏంచేసినా చెల్లుతుందనే తెంపరితనం నుంచి జగన్ బయటకు రావాలి. ఈ విషయంలో ప్రజలు సైతం ఆలోచించాలి. గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలపైనే కేసులు పెడుతున్నాము ఉద్దేశపూర్వకంగా ఎవరినీ అరెస్టు చేయట్లేదు.

# అమెరికాకు రష్యా వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

అమెరికాకు రష్యా గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఇరాన్ – ఇజ్రాయెల్ యుద్ధంలో అమెరికా సైనికంగా తలదూరిస్తే అత్యంత ప్రమాదకర పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది. ఈ సైనిక ఘర్షణలో అమెరికా సైన్యం జోక్యం చేసుకుంటే అనూహ్యమైన ప్రతికూల పరిణామాలు జరుగుతాయని తేల్చి చెప్పింది. రష్యా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మారియా జఖరోవా గురువారం ప్రముఖ అంతర్జాతీయ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లోని బుహెర్ష్‌లో ఉన్న అణు విద్యుత్ ప్లాంటులో రష్యా నిపుణులు పనిచేస్తున్నారని, దానిపై దాడి చేయొద్దని ఇజ్రాయెల్‌ను ఇప్పటికే కోరామని ఆమె చెప్పారు. ఆ ప్లాంటులో రష్యా ఇంధనాన్నే వినియోగిస్తున్నారని తెలిపారు. "ఇరాన్ అణు కర్మాగారాలపై ఇజ్రాయెల్ దాడులంటే యావత్ ప్రపంచం విపత్తుకు మిల్లీమీటర్ల దూరంలో ఉన్నట్టే" అని మారియా జఖరోవా వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లోని పలు అణు కర్మాగారాలు దెబ్బతిన్న విషయాన్ని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) నిర్ధారించిందని ఆమె గుర్తు చేశారు. "ఇరాన్‌లో అణు కర్మాగారాలు దెబ్బతింటుంటే అంతర్జాతీయ సమాజం ఏమైపోయింది పర్యావరణ



వేత్తలంతా ఏమై పోయారు ఇరాన్‌లో రాచుకునే యురేనియం రేడియేషన్ తమదాకా చేరదని వాళ్లు అనుకుంటున్నారేమో. అలాగైతే, వాళ్లంతా ఫుకుషిమాలో ఏం జరిగిందో చదివి తెలుసుకోవాలి" అని మారియా జఖరోవా సూచించారు. 2011లో జపాన్‌లోని ఫుకుషిమాలో జరిగిన అణు విద్యుత్ ప్లాంటు ప్రమాద ఘటనను గుర్తు చేస్తూ ఆమె ఈ కామెంట్స్ చేశారు.

**అమెరికా ఊహలో కూడా ఆ ఆలోచన చేయొద్దు : సెర్గీ**

ఇరాన్ – ఇజ్రాయెల్ యుద్ధంలోకి ప్రవేశించాలని ఊహలో కూడా అనుకోవద్దని అమెరికాకు రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యబ్‌కోవ్ బుధవారం వార్నింగ్ ఇచ్చారు. ఇలాంటి ఆప్షన్ల గురించి ఆలోచించడమే మానేయాలని ట్రంప్‌కు ఆయన సూచించారు. ఒకవేళ ఈ యుద్ధంలోకి అమెరికా ప్రవేశిస్తే యావత్ పశ్చిమాసియా పూర్తిస్థాయిలో యుద్ధరంగంగా మారుతుందని హెచ్చరించారు.

**యూఏఈ దౌత్యం పుతిన్ కీలక ప్రకటన**

ఇరాన్ – ఇజ్రాయెల్ యుద్ధంపై బుధవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో యూఏఈ అధ్యక్షుడు మహ్మద్ బిన్ జైద్ అల్ నహ్యాన్ ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం పుతిన్ ఓ అధికారిక ప్రకటనను విడుదల చేశారు. "ఇరాన్ – ఇజ్రాయెల్ ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ప్రయత్నాలు జరగాలి. ఇందుకోసం రాజకీయ, దౌత్య మార్గాలను వినియోగించుకోవాలి. ఈ దిశగా చర్యలను వేగవంతం చేయాలి" అని పుతిన్ పిలుపునిచ్చారు. అవసరమైతే ఇరాన్–ఇజ్రాయెల్ చర్చలకు తానే మధ్యవర్తిత్వం వహిస్తానని గతవారం పుతిన్ ప్రకటించారు. ఈవిషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌లకు తెలియజేశారు.

**యుద్ధంలోకి దూకొచ్చు, దూకకపోవచ్చు : ట్రంప్**

బుధవారం రోజు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా కూడా ఇరాన్ – ఇజ్రాయెల్ యుద్ధంలోకి దూకుతోందా ? అని మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. "మేం యుద్ధంలోకి దూకొచ్చు దూకకపోవచ్చు ఏదైనా చేయొచ్చు" అని వ్యాఖ్యానించారు.

# మెట్రో ఫేజ్-2కు ముఖ్యమంత్రి ప్రతిపాదన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం కేంద్ర మంత్రిని కోరారు.వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగర అవసరాలకు అనుగుణంగా 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి కూలంకషంగా వివరించారు. సుమారు రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడిగా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగరంలో ప్రయాణం వేగవంతం కావడమే కాకుండా, రోడ్లపై ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని, తద్వారా సుస్థిరమైన అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.పట్టణాభివృద్ధి శాఖ చేసిన సూచనల మేరకు మెట్రో రెండో దశ ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన మార్పులు చేర్పులతో కూడిన సవివరమైన ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ఇప్పటికే సమర్పించిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరానికి మెట్రో రెండో దశ ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఇతర శాఖల నుంచి కూడా అనుమతులు



త్వరితగతిన ఇప్పించాలని ఆయన కేంద్ర మంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో మెట్రో విస్తరణ ఆవశ్యకత, ప్రయోజనాలపై సమగ్ర చర్చ జరిగినట్లు సమాచారం.

# నోముల ప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కిరణ్ బేజాడి



**సికింద్రాబాద్ తెలంగాణ సేన జూన్ 19** : ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ ఆఫ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర మీడియా చైర్మన్ కిరణ్ బేజాడి, కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ నోముల ప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిరణ్ బేజాడి ఆయనకు శాలువా కప్పి సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంలో మాట్లాడిన నోముల ప్రకాష్, యువ, ఉత్సాహవంతుడైన కిరణ్ బేజాడి తెలంగాణ మీడియా చైర్మన్‌గా మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యం రాంపల్లి, జనరల్ సెక్రటరీ మున్నూరు చందు, ఆలయ ప్రధాన అర్చకులు, భక్తులు, స్నేహితులు, నాగులూరు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ పంపిణీ





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 19:** కమలాపూర్ హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలలోని విద్యార్థులకు అందిస్తున్న పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ పాల్గొని, విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం హరిజనవాడలోని అంగన్వాడీ సెంటర్లో ప్రభుత్వ అందిస్తున్న దుస్తులను బాలబాలికలకు పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ మల్లిక్ విష్ణు దాసు వంశీధర్ రావు శనిగరపు రమేష్ అంగన్వాడి టీచర్ పద్మ తదితరులు పాల్గొన్నారు

# నరసన్నపేట లో భూభారతి రెవెన్యూ సదస్సు



**తెలంగాణసేన** : భూ సమస్యలు భూ భారతి తోనే పరిష్కారం అవుతాయని రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని సమస్య పరిష్కరించుకోవాలి తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి సూచించారు గురువారం మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు . రెవెన్యూ సదస్సుల ద్వారా మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 1200 దరఖాస్తులు వచ్చినట్టు తలసీల్దార్ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు వుడేం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ద్వారా రైతులకు మేలు చేకూరుతుందన్నారు. గత ప్రభుత్వం ధరణితో భూ సమస్యలను పెంచిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గాడిపల్లి శ్రీధర్, దినేష్ ,నవీన్, భాను, కృష్ణ, బిక్షపతి, విజయ్ గ్రామపంచాయతీ, సిబ్బంది మరియు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కొత్తగూడ తెలంగాణ సేన** : రోజు జంగాలపల్లి గ్రామంలో భావితరానికి కాబోయే ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా జన్మదిన వేడుకలను గంగారాం మండల ప్రధాన కార్యదర్శి భూక్యా బాలు నాయక్ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసన్ సెల్ అధ్యక్షుడు దన్సారీ సారయ్య, అజ్మీరా నవీన్ కుమార్, మాలోత్ దేవేందర్ ఇస్లావత్ ఉపేందర్, ఇస్లావత్ అనేష్,దన్సరీ సునీల్, అజ్మీరా మోతిలాల్, ఈసం సురేష్ దదితరులు పాల్గొన్నారు.

# నా భవిష్యత్తు భారత్..

## భారత్ భవిష్యత్తు దిక్చూచి రాహుల్ జి..

## టీపీసీసీ కోఆర్డినేటర్ కొప్పుల మధు



**తెలంగాణ సేన** : మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు బావి భారత ప్రధాని భారత పార్లమెంట్ ప్రతిపక్ష నేత ఎంపీ మాన్యశ్రీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల చిన్నారులకు నోటుపుస్తకాలు, స్వీట్లను అందజేసిన టీపీసీసీ కోఆర్డినేటర్ కొప్పుల మధు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందీప్ కుమార్, ఉపాధ్యాయులు శృతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిల్వేర్ లింగం గౌడ్ గ్రామ మహిళలు,పెద్దలు, యువకులు ఉన్నారు.

# మంత్రి గడ్డం వివేక్ ను కలిసిన ఇరుకుల్ల రామకృష్ణ



**తెలంగాణ సేన** : తెలంగాణ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఘనులు, కార్మిక శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలపడం జరిగిందని అన్నారు, కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలకంగా పని చేస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ ప్రజా నాయకులుగా గుర్తింపు తెచ్చుకున్న గడ్డం వివేక్ రాబోయి రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు వరించాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

– రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్ గాంధీ..

– హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు.





**తెలంగాణ సేన, హుజురాబాద్ ప్రతినిధి 19:** దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ, ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు.రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,యువజన విభాగం,మహిళా అధ్యక్షురాలు, యువజన కాంగ్రెస్,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ,సేవాదళ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టు వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లా ఎడారిగా మారనుంది

## మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట తెలంగాణ సేన** : రేవంత్ రెడ్డి వెకిలి మాటలను ఖండిస్తున్నాం. గోదావరి కృష్ణా జలాల గురించి తెలియనివాడు... తెలంగాణ నీటి వనరులను ఎలా కాపాడుతాడు. చిన్న పగుళ్ల సాకు చూపి కాళేశ్వరం కూలిపోయిందన్నారు...కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే కాలేశ్వరాన్ని పండబెట్టి రైతుల పొలాలను ఎండగొట్టింది. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇస్తే... రేవంత్ రెడ్డి మాత్రం ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తూ ఓట్ల రాజకీయం చేస్తున్నారు... రేవంత్ రెడ్డి వేసే డబ్బులు రైతు భరోసా కాదు ఎన్నికల భరోసా. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రకారంగా ఇప్పటివరకు రైతులకు ప్రతి ఎకరాకు 25000 బకాయి పడ్డది... ఆ నగదు రైతుల ఖాతాలో వేస్తేనే కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నట్టు... రైతులు చైతన్యవంతులు, తెలివిగలవారు, కాంగ్రెస్ ఎన్నికలప్పుడే రైతుబంధు వేస్తుందని అర్థం చేసుకున్నారు. సీఎం రేవంత్ కు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి తెలంగాణకు హక్కుగా రావాల్సిన నీటి వనరుల పై కనీసం అవగాహన లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు నీరందించే దేవాదుల ప్రాజెక్టు ఏ బేసిన్ లో ఉందో కూడా రేవంత్ రెడ్డి కి అవగాహన లేని వీరా తెలంగాణ హక్కులను కాపాడేది. ఉమ్మడి వరంగల్ కరీంనగర్ ఖమ్మం జిల్లాలను ఎడారిగా మార్చే బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా తాగు, సాగునీటి అవసరాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించుకున్న, అభివృద్ధి పరుచుకున్న పాకాల, గణపురం, లక్నవరం రిజర్వాయర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేయడానికి తప్పు పడుతున్నాం. కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ ప్రజల హక్కుగా రావలసిన నీటి వనరులను కాపాడే చిత్తశుద్ధి లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు అన్యాయం జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక మంత్రులు సీతక్క, సురేఖలు, ఎమ్మెల్యేలు, కనీసం నోరు మెదపడం లేదు. కుట్రపూరితంగా కాళేశ్వరంలో నీటిని నిల్వ చేయకపోవడం వల్ల ఎస్ ఆర్ ఎస్ పీ లోని డీబీఎం 38 కాల్వ పూర్తిగా ఎండిపోయి రైతుల పొలాలు ఎండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మార్చినాటికే నీళ్ళు ఇవ్వలేమని చేతులెత్తేశారు అదే కేసీఆర్ గారి హయాంలో ఎర్రటి ఎండలు మే నెలలో సైతం నీటిని విడుదల చేసిన ఘనత దక్కుతుంది. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు తెలంగాణ ప్రజల అవసరాలు తెలియని రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ప్రయోజనాలను ఎలా కాపాడుతాడు. రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు నీటి దోపిడీకి గోదావరి బనకచర్ల కడుతుంటే రేవంత్ రెడ్డి ఎలా అడ్డుకుంటాడు.. రేవంత్ రెడ్డి వారి గురువు చంద్రబాబు నాయుడు ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాడు. రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి గోదావరి కృష్ణా జిల్లాలపై కనీస అవగాహన లేకుండా.. పరిపాలన సాగిస్తున్నందుకు తెలంగాణ ప్రజల హక్కులను కోల్పోయేలా చేస్తున్నందుకు వారు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కార్యక్రమంలో రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, నాయకులు తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, నార్లగిరి రమేష్, పులి రజనీకాంత్, బండి రజనీ కుమార్, శోభన్ కుమార్, నయీముద్దీన్, సల్వాజి రవీందర్రావు, జానకి రాములు, అఫ్జల్, రామ్మూర్తి, (పెద్ది) మూటిక రాజు, రాజ్ కుమార్, శరత్ చంద్ర, వీరస్వామి, రాకేష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు..

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ బూటకం




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్**: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను చంపేసి ఎప్పటి లాగే ఎన్ కౌంటర్ కథలు అల్లుతున్నారు. భారతదేశంలో మానవత్వం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రజల మాన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మావోయిస్టుల పేరుతో కొనసాగుతున్న మారణ హోమానికి ఆపే దిక్కే లేకుండా పోతున్నది. ఆపరేషన్ కగారు పేరుతో కొనసాగుతున్న నరమేధం ఆగిపోవాలని పౌర సమాజం ఎంతగా ఘోషిస్తున్నా కూడా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టి ఎన్కౌంటర్ హత్యలు కొనసాగిస్తూనే ఉంది. 18 జూన్ 2025 నాడు కేంద్ర కమిటీ సభ్యులు 2024 నాటి చర్చల గణేష్ భూటకపు ఎన్కౌంటర్లో హత్య గావింపబడ్డాడు. ఆయనతో పాటుగా ఏ వో బీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ మరియు అంజులు కూడా చనిపోయారు. గణేష్ ఎన్కౌంటర్ ఎప్పటిలాగే బూటకమని ప్రకటిస్తున్నాం. అందుతున్న భౌతిక పరిస్థితులను పట్టి చూస్తే సజీవంగా దొరికిన గణేష్, అరుణ, అంజు లను పట్టుకొని కాల్చి చంపినట్టుగా అర్థమవుతుంది. కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు మరింత విషపూరితమవుతున్నది. మనుషుల ప్రాణాలను హరించి వేస్తున్నది. చట్టాలు, రాజ్యాంగంను ప్రభుత్వాలే ఖాతరు చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి అరాచకత్వానికి పోటీ పెట్టి జూదం ఆడుతున్నది. పేద ప్రజలను పేద ప్రజల తరపున పోరాడుతున్న వాళ్లను లెక్కచేయకుండా చంపి వేస్తున్నది. పౌర సమాజం చర్చలు జరపాలని, శాంతిని నెలకొల్పాలని ఎంతగా ఒత్తిడి తెస్తున్న ఎన్కౌంటర్లతోనే సమాధానం చెబుతున్నది. ఈ బూటకపు ఎన్ కౌంటర్ల పర్వాన్ని పౌర హక్కుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది . ఏ ఓ బి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేష్ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి కిట్టుకూరు అడవి ప్రాంతంలో జూన్ 18న జరిగిన ఎన్కౌంటర్లో చనిపోయినట్టుగా పోలీసులు ప్రకటించారు. ఆయనతో పాటు మరో అగ్ర నాయకురాలు కమిటీ సీనియర్ నాయకురాలు అరుణ మరియు అంగరక్షకుడు అంజు చనిపోయినట్లుగా ప్రకటిస్తున్నారు. పోలీసులు చంపేసి ఎదురుకాల్పులు జరిపినట్టుగా కట్టు కథలు చరిత్ర పొడుగునా అల్లుతూనే ఉన్నారు. పోలీసులు తెలుపుతున్న కథనం ప్రకారమే ఎన్ కౌంటర్ జరిగినది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గ్రేహౌండ్స్ బలగాలను ఇప్పటికీ ఉపయోగిస్తున్నది. చంద్రబాబు నాయుడు నక్సలైట్ల ఎడల ప్రతీకారం తీర్చుకుంటున్నాడు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు చత్తీస్ఘడ్లో మే 21న ఎన్కౌంటర్లో చనిపోతే ఆయన శవాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ లోకి రానివ్వకుండా అడ్డుపడ్డాడు. చట్టాలను రాజ్యాంగాన్ని అపహాస్యం చేశాడు. కుటుంబీకులను అవమానపరిచాడు. శవాల పైన సైతం పగబట్టి కక్ష తీర్చుకోవడం బహుశా ప్రపంచ చరిత్రలో ఒక ముఖ్యమంత్రి ఒడిగట్టిన ఘటనగా మిగిలిపోతుంది. పాలకులు విలువల ప్రాతిపదికన పాలన సాగించాలి. ఇలాంటి పాలకుల చేతిలో మానవత్వం మంట కలిసి అంతర్జాతీయంగా దిగజారిపోతున్నాం.రాజ్యాంగం శవాలకు కూడా హక్కులు ఉంటాయని ఘోషిస్తుంది. పాలకులు శ్రద్ధ చూపడం లేదు. ప్రభుత్వాలను నిలదీసే శక్తి లేకుండా పోవడం ఈ కాలపు విషాదకరం. న్యాయస్థానాలు తమకు పట్టనట్లుగా మిన్నకుండి పోతున్నాయి. ఫలితంగా ప్రభుత్వాలు ఇష్టరీతిగా ప్రజల పైన హింసను ప్రయోగిస్తున్నాయి. ప్రశ్నించే వారి మీద పడి చంపేస్తున్నారు. దండకారణ్యంలో ఈపాటికి 550 మందిని చంపేశారు. అందులో మూడో వంతు ఆదివాసీలు ఉన్నారు. భూగర్భవనరులను కార్పొరేట్లకు ధారాధత్తం చేయాలనే లక్ష్యంతో అడ్డుపడిన మావోయిస్టులను ఆదివాసీలను విచక్షణారహితంగా చంపేస్తున్నారు.

# యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఆధ్వర్యంలో ఘనంగా ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు...





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 19 :** యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి , హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు గారి ఆదేశాల మేరకు, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, జమ్మికుంట పట్టణ మరియు మండల యూత్ కాంగ్రెస్ పక్షాన రాహుల్ గాంధీ గారికి "జన్మదిన శుభాకాంక్షలు" తెలిపారు.అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు, 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం వారసులు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని అన్నారు. రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచి, ఆ తదుపరి ఏఐసిసి అధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని వహించారన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు 3500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి, అదే విధంగా న్యాయ యాత్ర ద్వారా పేద అట్టడుగు మరియు వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమంతో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తేలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో ఈ దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, కార్యదర్శి దొడ్డె సంధ్య నవీన్, పింగిలి చైతన్య రమేష్, అసెంబ్లీ కార్యదర్శి పాతకాల రమేష్, రోమాల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, పైడిపల్లి వెంకటేష్, నాయకులు జావిద్, సూర్య రెడ్డి, ఇల్లందుల శివ, బండి పవన్, అష్రఫ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేసేంత వరకు కష్టపడుదాం

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి



**నల్గొండ జిల్లా తెలంగాణ సేన 19:** శాలిగౌరారం మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, లోక్సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేవరకు అందరం కష్టపడి పని చేయాలని, రాహుల్ గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సామాన్య గొంతు కాపాడాలని జై భీమ్ జై సంవిధాన్ జై బాపు అనే నినాదంతో రాహుల్ గాంధీ ముందుకు వెళ్తున్నారని అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి కార్మికుల కర్షకుల విద్యార్థుల కష్టాలను రాహుల్ గాంధీ తెలుసుకొని నిరంతరం పేద ప్రజల కోసం పోరాటం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నరసింహ, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండపల్లి కొమురయ్య , మార్కెట్ డైరెక్టర్ జోజి రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూక కిరణ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్, కాంగ్రెస్ నాయకులు కట్టంగూరి సురేందర్ రెడ్డి, వడ్లకొండ పరమేష్, ననుబోతు అంజయ్య మాధగోని అంజయ్య, రవీందర్ రెడ్డి, కొక సాయి, తోటకూరి పరుశరాములు,గుండ్లపల్లి సైదులు , వలిశెట్టి సైదులు,జమ్మూ అశోక్ నూక కిషోర్ ,లొడంగి మహేష్, బండమీది రమేష్, రామచంద్రయ్య, నాగరాజు, ఎర్ర సుధాకర్,అన్నెబొయిన అనిల్,వడ్లకొండ సైదులు,సింగరి శ్రీనువాస్, బందెలా ఉదయ్, ముత్తయ్య ,సుల్తాన్ వెంకన్న వేముల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## ఉప్పల్ రైల్వే స్టేషన్ లో ,బస్టాండ్ ఆవరణలో శ్రమదానం

## ప్రయాణికులకు అల్పాహారం







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 19:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన పురస్కరించుకొని కమలాపూర్ మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో ఉప్పల్ రైల్వే స్టేషన్ లో మరియు బస్టాండ్ ఆవరణలో శ్రమదాన కార్యక్రమం చేసి ప్రయాణికులకు అల్పాహారంగా ఉప్మాను అందించారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కమలాపూర్ మండల్ ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, ఆడెపు శ్రీకాంత్, పుల్ల వెంకటేష్, ఎండి ఆఫీస్, మిల్కురి అరవింద్, వైనాల వంశీ , మెరుగు గణేష్, మరియు ఉప్పల్ గ్రామం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మొండెద్దుల నాగరాజ్, మారపల్లి సత్యపాల్, పంజాల రాజేష్, చల్లూరి హరీష్, మొండెద్దు ల సంపత్, ఎండి జలీల్, రాకేష్, అజయ్, నేదునూరి నాగరాజు మొదలగువారు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి పేదలకు ఆర్థిక భరోసానిస్తుంది



**శాలిగౌరారం, తెలంగాణ సేన:** నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం బైరవునిబండ గ్రామానికి చెందిన దండ సోమిరెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి (సిఎంఆర్ఎఫ్) మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ద్వారా మంజూరైన 1 లక్ష రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.సీఎం సహాయ నిధి తో పేద లకు ఆర్థిక భరోసా నిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పడాల శంకర్, ఉపాధ్యక్షులు గౌస్,నాయకులు దండ శ్యామ్,పినికేశి వెంకట్ రెడ్డి,జయమ్మ,పూలమ్మ,సరోజనమ్మ,కె.రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్. నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి ఆయన అనుచరగలం దాడి..



**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ కాంసెన్ / రహమత్ నగర్ డివిజన్ సిఎన్.రెడ్డ్ అనుచరగలం నిన్న అనగా జిహెచ్ఎంసి యూసఫ్ గూడ సర్కిల్-19 ఏఎంసి అధికారి బాలరాజు పట్ల దాడి చేసిన విషయమై, బండపల్లి భవాని శంకర్ (కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్/నగర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్కిల్- 19 ఆఫీసులో %ూవీజ% అధికారి బాలరాజుని కలిసి జరిగిన. సంఘటనపై సంఘీభావం తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడి పార్టీని అధికారంలోనికి తీసుకువచ్చి అద్భుతమైన పథకాలను అమలు చేసి కాంగ్రెస్ పార్టీని మరింతగా ప్రజల వద్దకు చేరే విధంగా ఎల్లవేళలా కృషి చేస్తూ ఉంటే, బి.ఆర్.ఎస్. నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన %జచీ%.రెడ్డి అతని అనుచరులు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్న తీరును బండపల్లి భవాని శంకర్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా సహకరిస్తుందని, పార్టీలు మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారే పార్టీకి చెడ్డ పేరు తెచ్చే విధంగా అధికారులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ఏ రాజకీయ పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు పనిచేయవద్దని, అధికారులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని బండపల్లి భవాని శంకర్ అన్నారు.ఈ విషయాన్ని పార్టీ పెద్దల దృష్టికి తీసుకు వెళ్తానని అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గ్యారా నాగరాజు , యాదయ్య ,అరుణ్ గౌడ్, సుందర్ రాజు, బెన్వర్ , శివ, మలాకి , డివిజన్ మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సువర్ణమ్మ ఫర్హిదా బేగం , మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు




**రామన్న పేట, తెలంగాణ సేన న్యూస్:** రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు-బట్టె సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు రామన్నపేట పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.. ముఖ్య అతిథిగా హజరైన నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్-అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి యువజన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రామన్నపేట పట్టణంలోని బి. సి కాలనీ-ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులను పంపిణీ చేసారు.అంగన్ వాడీ-3 లో అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు పలుక లను బహుకరించారు. ఏరియా ఆసుపత్రిలి లో రోగులను పరామర్శించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ భారత దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. రూ.150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం వారసులు ,దేష్ కీ నేత రాహుల్ గాంధీ అని కొనియాడారు.భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా ప్రజామోదంతో అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీ గా గెలిచి,తదుపరి ఎఐసిసి అధ్యక్షులు గా కాంగ్రెస్ పార్టీ ని అగ్రస్థానంలో ఉంచారన్నారు.భారత్ జోడో యాత్రలి పేరిట కాశ్మీర్-కన్యాకుమారి వరకు 3500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను తెలుసుకొని, పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ గారు అన్నారు న్యాయ యాత్రలి ద్వారా పేద అట్టడుగు మరియు వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యా న్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమం తో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తేలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి రాహుల్ గాంధీ చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. రాహుల్ గాంధీని రానున్న రోజుల్లో మన దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని లిప్రధానమంత్రి గా చూడబోతున్నామని ఆశాభావం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలోబీనకిరేకల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్ గారు, చిట్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దామనూరి పృథ్వీ గారు, రామన్నపేట మండల ఉపాధ్యక్షులు కల్లూరి శివ గారు, కందగట్ల రాహుల్ గారు, యువజన కాంగ్రెస్ మాజీ మండలధ్యక్షులు గురిజాల మహేష్ రెడ్డి, గారు గురుకు శివ, మహమ్మద్ జానీ, సబ్బు రాజు, బుర్రి సతీష్, కళ్లెం ధర్మనందన్, సుర్వి నవీన్, పల్లెర్ల రవీందర్ రెడ్డి,అందె చంద్ యాదవ్,జక్కలి రాజు,గోలి అరవింద్,సింగరాజు యశ్వంత్, లెంకల ఉమేష్, లెంకల కోటి, సుర్వి మచ్చగిరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పొరపాటున కూడా ఉదయం ఖాళీ కడుపుతో ఇవి అస్సలు తినకండి.. పెద్ద ప్రమాదమే!



ఉదయం అల్పాహారంలో తినడం వల్ల కడుపులో అసౌకర్యం, శక్తి లేకపోవడం లేదా పోషకాలను సరిగా గ్రహించకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. రోజు మీ అల్పాహారం సమతుల్యంగా ఉండటం ముఖ్యం. ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఉంటాయి.. కొన్ని ఆహారాలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. కానీ ఉదయం అల్పాహారంలో వాటిని తినడం ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు వైద్య నిపుణులు. కొన్ని ఆహారాలను ఖాళీ కడుపుతో తినడం వల్ల మీ శరీరంపై ప్రతిచర్యలు కలుగుతాయి. ఈ ఆహారాలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఆమ్లత్వం, ఫైబర్, చక్కెర అధికంగా ఉండే ఈ పదార్థాలను ఉదయం అల్పాహారంలో తినడం వల్ల కడుపులో అసౌకర్యం, శక్తి లేకపోవడం లేదా పోషకాలను సరిగా గ్రహించకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. రోజు మీ అల్పాహారం సమతుల్యంగా ఉండటం ముఖ్యం. ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఉదయాన్నే మీరు ఏమి తినకూడదో తెలుసుకుందాం. సిట్రస్ పండ్లు: సిట్రస్ పండ్లలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కానీ వాటి అధిక ఆమ్లత్వం ఖాళీ కడుపుతో తింటే కడుపు పొరను చికాకుపెడుతుంది. ఇది ముఖ్యంగా యాసిడ్ రిఫ్లక్స్ ఉన్నవారిలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది.

**పచ్చి కూరగాయలు:** పచ్చి కూరగాయలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ వాటిలో కరగని ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. వీటిని ఖాళీ కడుపుతో తింటే హానికరం కావచ్చు. ఉదయం వాటిని తినడం వల్ల ఉబ్బరం, గ్యాస్ లేదా కడుపు తిమ్మిర్లు వస్తాయి.

**గ్రానోలా:** ప్రజలు తరచుగా వాటిని ప్రయోజనకరంగా భావిస్తారు, కానీ గ్రానోలాలో అధిక మొత్తంలో చక్కెర మరియు శుద్ధి చేసిన నూనె ఉంటాయి. ఉదయం ఖాళీ కడుపుతో చక్కెరతో కూడిన వస్తువులను తినడం వల్ల శక్తి తగ్గుతుంది.

**గ్రీన్ స్మూతీ:** కాలే, పాలకూర వంటి ఆకు కూరలు ఆరోగ్యకరమైనవి. కానీ మీరు వాటిని పచ్చిగా తింటే వాటిలో అధిక మొత్తంలో ఆక్సలేట్, ఫైబర్ ఉంటాయి. ఖాళీ కడుపుతో వీటిని తీసుకోవడం వల్ల కాల్షియం లోపం నిరోధించవచ్చు. దీనివల్ల మీరు ఉబ్బరం లేదా గ్యాస్ వంటి సమస్యలను ఎదుర్కొంటారు. ఎల్లప్పుడూ ఉడికించిన వాటిని తినండి.

**టమోటాలు:** యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. టమోటాలు చాలా పుల్లగా ఉంటాయి. అల్పాహారంగా వీటిని తినడం వల్ల కడుపు పొర చికాకు కలిగిస్తుంది. కాలక్రమేణా గ్యాస్ట్రిటిస్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను పెంచుతుంది.

**అరటిపండ్లలో.. :** పొటాషియం పుష్కలంగా ఉంటుంది. కానీ చక్కెర అధికంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. రక్తంలో మెగ్నీషియం అకస్మాత్తుగా పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది.

## సంతానం లేమి సమస్యకు చెక్ పెట్టే దివ్య ఔషధం..! పతంజలి ఔషధ ప్రయోజనాలు




నేటి తరంలో పెరుగుతున్న వంధ్యత్వ సమస్యకు పతంజలి ఆయుర్వేదం సహజమైన పరిష్కారాలను అందిస్తోంది. అశ్వగంధ, శతావరి వంటి ఔషధాలు, దివ్య పుష్పాంజలి క్వాత్, దివ్య చంద్రప్రభ వతి వంటి మందులు పురుషులు, స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచుతాయి. యోగా, ప్రాణాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి వంధ్యత్వ నివారణలో కీలకపాత్ర పోషిస్తాయి. నేటి కాలంలో వేగంగా మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, క్రమరహిత ఆహారపు అలవాట్లు, శరీరంలో హార్మోన్ల మార్పుల కారణంగా చాలా మంది దంపతులు ఇన్‌ఫర్టిలిటీ సమస్యను ఎదుర్కొంటున్నారు. దీని చికిత్స వైద్య శాస్త్రంలో అందుబాటులో ఉంది. పతంజలి ఆయుర్వేదం ఈ దిశలో అనేక ప్రభావవంతమైన మందులు, నివారణలను కూడా సూచించింది, ఇది ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా ఈ సమస్యను మూలం నుండి నిర్మూలించడంలో సహాయపడుతుంది. పతంజలి పరిశోధనా సంస్థ హరిద్వార్ వంధ్యత్వ చికిత్సపై కూడా పరిశోధన చేసింది. దీనిలో కొన్ని మందులు ప్రయోజనకరంగా ఉన్నాయని వివరించబడింది. మందుల గురించి తెలుసుకునే ముందు ఇన్‌ఫర్టిలిటీకి కారణం ఏమిటో తెలుసుకుందాం.. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చు. హార్మోన్ల అసమతుల్యత ఒక ప్రధాన సమస్య. స్త్రీలలో క్రమరహిత పీరియడ్స్ లేదా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని కారణంగా ఇన్‌ఫర్టిలిటీ సమస్య పెరుగుతుంది. పురుషులు, స్త్రీలలో శుక్రకణాల సంఖ్య తగ్గడం ప్రారంభమవుతుంది. అధిక ఒత్తిడి, నిరాశ కూడా దీనికి కారణం కావచ్చు. ఊబకాయం లేదా చాలా తక్కువ బరువు ఉండటం కూడా దీనికి కారణం కావచ్చు. థైరాయిడ్ లేదా డయాబెటిస్ వంటి వ్యాధులు, ధూమపానం వంటి వ్యసనం, మద్యం సేవించడం, వయస్సు పెరగడం కూడా దీనికి కారణం కావచ్చు.

**పతంజలి ఔషధాల ప్రయోజనాలు :** పతంజలి పరిశోధనలో అశ్వగంధ పొడి వంధ్యత్వానికి చికిత్స చేయడంలో ప్రయోజనకరంగా ఉంటుందని తేలింది. అశ్వగంధ పురుషులలో శుక్రకణాల నాణ్యత, సంఖ్యను పెంచడంలో సహాయపడుతుంది. ఇది మహిళలకు అండోత్సర్గమును కూడా నియంత్రిస్తుంది.

**శతావరి పొడి :** ఆస్పరాగస్ మహిళలకు ఒక వరంలా పరిగణించబడుతుంది. ఇది గర్భధారణ అవకాశాలను పెంచుతుంది, గర్భాశయాన్ని బలపరుస్తుంది. ఇది హార్మోన్ల అసమతుల్యతను కూడా నియంత్రిస్తుంది.

**దివ్య పుష్పాంజలి క్వాత్ :** ఈ ప్రత్యేక రకం కషాయం మహిళల్లో సంతానోత్పత్తిని పెంచడంలో, రుతుక్రమ సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది.

**దివ్య చంద్రప్రభ వతి :** ఈ ఔషధం పురుషులు, మహిళలు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడం ద్వారా శారీరక బలహీనతను తొలగిస్తుంది.

**దివ్య యౌవ్వనామృత వతి :** ఇది ముఖ్యంగా శుక్రకణం లేకపోవడం, బలహీనత వంటి పురుషుల వంధ్యత్వానికి సంబంధించిన సమస్యలను తొలగిస్తుంది.

**పతంజలి ప్రత్యేక చిట్కాలు :** పతంజలి కేవలం మందులపైనే కాకుండా జీవనశైలి మార్పులపై కూడా దృష్టి పెడుతుంది. వంధ్యత్వాన్ని అధిగమించడానికి క్రమం తప్పకుండా యోగా, ప్రాణాయామం చాలా ముఖ్యమైనవని స్వామి రామ్‌దేవ్ స్వయంగా చెప్పారు. ముఖ్యంగా కపాల్‌భతి, అనులోమ-విలోమ, భస్త్రిక వంటి ప్రాణాయామాలు సంతానోత్పత్తిని పెంచడంలో సహాయపడతాయి. దీనితో పాటు ఆకుపచ్చ కూరగాయలు, కాలానుగుణ పండ్లు, డ్రై ఫ్రూట్స్, నెయ్యి, పాలు తీసుకోవాలి. వేయించిన ఆహారాలు, జంక్ ఫుడ్, ఎక్కువ కారంగా ఉండే ఆహారానికి దూరంగా ఉంటే మంచిది. ఎక్కువ నీరు తాగాలి :

## మీ బడ్జెట్?లో యూరప్ ట్రిప్.. టాప్ 5 చౌక యూరప్ దేశాలు ఇవే..











యూరప్‌కు వెళ్లడం ఎల్లప్పుడూ ఖరీదైనదిగా ఉండనవసరం లేదు. చాలా మంది యూరప్ అంటే పారిస్, లండన్ లేదా రోమ్ వంటి పెద్ద నగరాలు అని అనుకుంటారు. ఇది చాలా ఖరీదైనది కావచ్చు. కానీ నిజం ఏమిటంటే యూరప్‌లో చాలా అందమైన, సరసమైన దేశాలు ఉన్నాయి. ఇక్కడ మీరు ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా గొప్ప సమయాన్ని గడపవచ్చు. యూరప్‌లోని 5 చౌక దేశాలు ఏంటి.? ఈరోజు తెలుసుకుందాం..

**బల్గేరియా:** యూరప్‌లో సందర్శించడానికి అత్యంత చౌకైన ప్రదేశాలలో బల్గేరియా ఒకటి. రంగులు, చరిత్రతో నిండిన ప్లోవ్‌డివ్ పాత పట్టణం గుండా మీరు నడవవచ్చు. ఎండ ఎక్కువగా ఉండే, రద్దీగా లేని నల్ల సముద్రం వెంబడి ఉన్న బీచ్‌లను కూడా మీరు ఆస్వాదించవచ్చు. మీరు ప్రకృతిని ఇష్టపడితే, హైకింగ్ లేదా స్కీయింగ్ కోసం పర్వతాలను వీక్షించవచ్చు. ఇక్కడ ఆహారం చౌకగా, రుచికరంగా ఉంటుంది. పబ్లిక్ బస్సులు, రైళ్లు ఉపయోగించడానికి సులభమైనవి, చాలా సరసమైనవి. డబ్బు ఆదా చేయాలనుకునే ప్రయాణికులకు ఈ దేశం నిజంగా మంచిది.

**రొమేనియా:** రొమేనియా ఒక అద్భుత కథలోని ప్రదేశంలా అనిపిస్తుంది. మీరు డ్రాక్యులా కోట అని పిలువబడే ప్రసిద్ధ బ్రాన్ కోట వంటి కోటలను సందర్శించవచ్చు. ఈ దేశం పచ్చని కొండలు, ప్రశాంతమైన గ్రామాలు, పాత సంప్రదాయాలతో నిండి ఉంది. ట్రాన్సిల్వేనియా అన్వేషించడానికి గొప్ప ప్రాంతం, మీరు హైకింగ్ లేదా ప్రకృతి పర్యటనలను ఇష్టపడితే కార్పాతియన్ పర్వతాలు ఉన్నాయి. రాజధాని బుకారెస్ట్‌లో చాలా పార్కులు, మ్యూజియంలు, చూడటానికి సరదా ప్రదేశాలు ఉన్నాయి. ఉత్తమ భాగం ఏమిటంటే ప్రతిదీ చాలా ఇతర యూరోపియన్ దేశాల కంటే చాలా చౌకగా ఉంటుంది.

**అల్బేనియా:** అల్బేనియా అంతగా ప్రసిద్ధి చెందలేదు. కానీ ఇది యూరప్‌లోని ఉత్తమ బడ్జెట్ గమ్యస్థానాలలో ఒకటి. ఇది గ్రీస్‌లో ఉన్న బీచ్‌ల మాదిరిగానే కనిపించే శుభ్రమైన నీలిరంగు బీచ్‌లను కలిగి ఉంది. ప్రజలు దయగలవారు. ఆహారం తాజాగా మరియు రుచితో నిండి ఉంటుంది. రాతి ఇళ్ళు, అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉన్న బెరాట్, జిరోకాస్టర్ వంటి పాత పట్టణాలను మీరు సందర్శించవచ్చు. ఎక్కువ మంది పర్యాటకులు ఉండరు కాబట్టి ఇది మరింత ప్రశాంతంగా, ప్రత్యేకంగా అనిపిస్తుంది. బీచ్ సంస్కృతి, పొదుపు కోరుకునే వ్యక్తులకు అల్బేనియా సరైనది.

**పోలాండ్:** పోలాండ్ చరిత్ర, ఆకర్షణలతో నిండి ఉంది. క్రాకో, వార్సా వంటి నగరాల్లో అందమైన వీధులు, పాత భవనాలు, ఆనందించడానికి చాలా సంస్కృతి ఉన్నాయి. క్రాకో చౌకగా, శక్తితో నిండినందున విద్యార్థులు, బ్యాక్‌ప్యాకర్లకు చాలా నచ్చుతుంది. మీరు రుచికరమైన పోలిష్ ఆహారాన్ని ప్రయత్నించవచ్చు. మ్యూజియంలను సందర్శించండి. ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా నడక పర్యటనలకు వెళ్లండి. మీరు ప్రకృతిని ఇష్టపడితే పోలాండ్‌లో అందమైన గ్రామీణ సరస్సులు, అడవులు కూడా ఉన్నాయి. మీరు బడ్జెట్‌లో ప్రయాణిస్తుంటే యూరప్‌లో వెళ్ళడానికి ఇది ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి.

**హంగేరీ:** బడ్జెట్ ప్రయాణికులకు హంగేరీ మరో అగ్ర ఎంపిక. రాజధాని నగరం బుడాపెస్ట్ వెచ్చని స్నానపు గదులు, వంతెనలు, అద్భుతమైన భవనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది గతం నుంచి వచ్చిన నగరంలా కనిపిస్తుంది. కానీ ఇప్పటికీ జీవితం, వినోదంతో నిండి ఉంది. మీరు చౌకైన ఆహారం, చౌకైన బస స్థలాలను కనుగొనవచ్చు. ఇది సుదీర్ఘ పర్యటనలకు గొప్పగా చేస్తుంది. దేశంలోని ఇతర ప్రాంతాలలో కోటలు, చిన్న పట్టణాలు, సరస్సులు కూడా ఉన్నాయి. హంగేరీ అందం, చరిత్ర కలిగి ఉంది.

## అరటి పండు తిన్న తర్వాత ఈ పదార్థాలు తింటున్నారా..? మీ లైఫ్ డెంజర్‌లో పడినట్టే..







అరటి పండులో లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని పోషకాల పవర్ హౌస్ అంటారు. ఈ పండులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. దీన్ని తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటి పండులో మెగ్నీషియం, పొటాషియం, పీచు మొదలైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అరటి పండుతో అనేక ప్రయోజనాలున్నప్పటికీ.. కొన్ని ఫుడ్స్‌తో కలిపి తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాంటి ఆహారాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినకూడదు. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినడం వల్ల అజీర్ణం చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, అరటిపండ్లు, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈ కలయిక మీ ఆరోగ్యానికి హానికరం. అరటిపండ్లు తిన్న తర్వాత వీటిని తీసుకోవడం వల్ల పొట్ట సమస్యలు కలిగిస్తాయి.

అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినకూడదు. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినడం వల్ల అజీర్ణం చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, అరటిపండ్లు, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈ కలయిక మీ ఆరోగ్యానికి హానికరం. అరటిపండ్లు తిన్న తర్వాత వీటిని తీసుకోవడం వల్ల పొట్ట సమస్యలు కలిగిస్తాయి.

అరటిపండ్లు తిన్న తర్వాత తీపి పదార్థాలు కూడా తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటిపండ్లు తిన్న తర్వాత వాటిని తీసుకోవడం వల్ల శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. మధుమేహం లేకపోయినా అరటి పండు తర్వాత స్వీట్స్ తినకూడదని చెబుతున్నారు.

అంతేకాదు.. రాత్రిపూట కూడా అరటి పండును అస్సలు తినకూడదని నిపుణులు చెబుతుంటారు. బనానా తిన్న తర్వాత వేయించిన పదార్థాలు తినకూడదు. కారంతో చేసిన పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండాలి. కాఫీలు, టీలు బనానా తిన్నాక తాగడం మానేయాలి. దీని వల్ల జీర్ణసమస్యలు , అలెర్జీలు, ముఖంపై మచ్చలు వస్తాయి.

అలాగే అరటిపండు తిన్న తర్వాత కాఫీ తాగకూడదు. ఈ సమయంలో కాఫీ తాగడం వల్ల మలబద్ధకం ఏర్పడుతుంది. అరటిపండు తిన్న వెంటనే చల్లటి నీరు తాగకూడదు. దీనివల్ల జీర్ణ ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడతాయి. రాత్రిపూట సాధ్యమైనంతవరకు అరటి పండును తినకపోవడమే మేలు.

బంగాళదుంప, అరటి పండును కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. బంగాళదుంపలో పిండిపదార్థం ఎక్కువగా ఉంటుంది. రెండింటినీ కలిపి తినడం వల్ల జీర్ణ సమస్యలు, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు ఏర్పడవచ్చు. అందుకే ఈ రెండిండి కాంబినేషన్‌కు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## అలసత్వం వద్దు.. నిద్ర తగ్గితే వచ్చే 5 ప్రమాదకర సమస్యలు ఇవే



నిద్ర అనేది మనిషి ఆరోగ్యం, శ్రేయస్సులో అత్యంత ముఖ్యమైన భాగం. అవసరమైన గంటలు నిద్ర లేకపోవడం, మంచి నాణ్యత గల నిద్ర దొరకకపోవడం వల్ల ఆరోగ్యంపై అనేక విధాలుగా ప్రభావం పడుతుంది. ప్రతిరోజూ కనీసం 7-8 గంటలు నిద్రపోవడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలామంది తమ నిద్ర సమయాన్ని ఇతర పనుల కోసం కేటాయించి విశ్రాంతి తీసుకోవడం లేదు ఇలా చేయడం వల్ల కేవలం నిద్ర ఆరోగ్యంపైనే కాదు, మొత్తం శరీరం, శ్రేయస్సుపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. బరువు పెరగడం నుంచి క్యాన్సర్, మధుమేహం, డిప్రెషన్ వంటి తీవ్రమైన వ్యాధుల ముప్పు పెరగడం వరకు, ఈ జాబితా అంతులేనిది. అందుకే, చక్కగా నిద్రపోవడం అత్యవసరం. మీరు నిద్ర గంటలను తగ్గించుకుంటే మీ శరీరానికి ఏమి జరుగుతుందో తెలుసుకోండి..

**1. బరువు పెరుగుట:** మీరు నిద్ర లేకపోతే, అది ఆకలిని నియంత్రించే హార్మోన్లైన 'ఘ్రెలిన్', 'ల్యాప్టిన్' సమతుల్యతను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల మీకు అధిక కేలరీలు, చక్కెర పదార్థాలపై కోరిక పెరిగి, ఎక్కువగా తినేలా చేస్తుంది. ఇది తక్కువ శక్తి, తక్కువ శారీరక శ్రమతో కలిసి బరువు పెరగడానికి దారితీస్తుంది.

**2. టైప్ 2 మధుమేహం ప్రమాదం:** మీరు నిద్రలేమితో బాధపడుతున్నప్పుడు, ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకునే మీ శరీర సామర్థ్యం దెబ్బతింటుంది. దీనివల్ల 'ఇన్సులిన్ రెసిస్టెన్స్' ఏర్పడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది, కాలక్రమేణా టైప్ 2 మధుమేహానికి దారితీస్తుంది.

**3. గుండె జబ్బుల ప్రమాదం:** నిద్రలేమి గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది అధిక రక్తపోటుకు దారితీస్తుంది, 'కార్టిసాల్' వంటి ఒత్తిడి హార్మోన్లను పెంచుతుంది మరియు మంటను కలిగిస్తుంది. ఈ కారకాలన్నీ కలిసి గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు ఇతర గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి.

**4. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ:** నిద్రలో మీ శరీరం 'సైటోకైన్‌లను' విడుదల చేస్తుంది, ఇవి అంటువ్యాధులు మరియు మంటలతో పోరాడటానికి సహాయపడతాయి. అయితే, మీకు అవసరమైన నిద్ర లేకపోతే, సైటోకైన్ ఉత్పత్తి తగ్గుతుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. **5. క్యాన్సర్ ప్రమాదం:** తక్కువ నిద్ర దెబ్బతినడాన్ని సరిచేసే మరియు కణాల పెరుగుదలను నియంత్రించే శరీర సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీనితో పాటు, ఇది 'మెలటోనిన్' ఉత్పత్తిని కూడా ప్రభావితం చేస్తుంది, ఇది రొమ్ము, ప్రోస్టేట్ మరియు కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ల అభివృద్ధికి దారితీస్తుంది

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 20 - 06 - 2025

### తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి..

## వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి అధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు. రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

**ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..**

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

**వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఏఈవో**

వెదజల్లటం రైతుకు చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

## చదువుకు దూరంగా చిన్నారులు



బడి బయటే బాల్యం బందబారిపోతున్నది. ఆట పాటల్లో, చదువు సంధ్యల్లో మునిగితేలాల్సిన పిల్లలు ఏదో ఒక కారణంతో పలకాబలపానికి దూరమైపోతున్నారు. బడికి వెళ్లాల్సిన బాల్యానికి 6 నుంచి 17 సంవత్సరాల వయసును కొలమానంగా తీసుకుంటారు. ఈ వయోపరిధిలోని పిల్లలు బడిలో ప్రాథమిక లేదా హైస్కూల్ విద్యలో నమోదై ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా ఈ వయసు పిల్లలు చదువులు మానేయడం అంతకంతకూ పెరుగుతున్నది. ఓవైపు నమోదు తగ్గిపోతున్నది. మరోవైపు మధ్యలో చదువు మానేసేవారి సంఖ్యా పెరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 2025లో ఇలాంటి పిల్లల సంఖ్య 27.2 కోట్లు దాటింది. యునెస్కో విశ్వ విద్యా పర్యవేక్షణ (జెమ్) బృందం తాజా నివేదిక ఈ వివరాలు వెల్లడించింది. బడికి వెళ్లలేని/వెళ్లని చిన్నారుల సంఖ్య గతేడాది అంచనాలతో పోలిస్తే స్వల్పంగా (3.1%) పెరగడం గమనార్హం. మొత్తంగా చూస్తే బడివయసు పిల్లల్లో చదువుకోనివారు ప్రాథమిక దశ పిల్లలు 11 శాతం (7.8 కోట్లు), దిగువ సెకండరీ దశ పిల్లలు 15 శాతం (6.4 కోట్లు), ఎగువ సెకండరీ దశ పిల్లలు 31 శాతం (13 కోట్లు) ఉన్నారు. రాజకీయ అస్థిరతలు, పేదరికం, వసతుల లేమి ఇందుకు ప్రధాన కారణాలని చెప్పక తప్పదు. ఘర్షణాత్మక ప్రాంతాల్లో బడికి వెళ్లలేని పిల్లల సంఖ్య రికార్డులకు ఎక్కిన దానికన్నా తక్కువే ఉంటుందని నివేదిక సూచించింది. ఉదాహరణకు గాజా వంటి నిత్య సంక్షుభిత ప్రాంతాల్లో లెక్కలు తీయడమూ అనేక ఇబ్బందులతో కూడుకుని ఉంటుందనేది తెలిసిందే. పిల్లలు చదువుకోలేకపోవడానికి లింగవివక్ష కూడా కారణమవుతున్నది. అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేజిక్కించుకున్న తర్వాత బాలికలు బడికి వెళ్లవద్దని నిషేధం విధించడంతో ఎందరో చదువుకు దూరమయ్యారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4 (ఎస్డీజీ-4) అనే చొరవను చేపట్టింది. ఇందులో ప్రభుత్వాలు తమతమ జాతీయ లక్ష్యాలు సాధిస్తే 2030 నాటికి చదువుకోలేని పిల్లల సంఖ్య 16.5 కోట్లకు తగ్గుతుందని అంచనా వేశారు. అయితే ఈ ఏడాది ఈ లక్ష్య సాధనలో 4 శాతం వెనుకబడిపోవడంతో 7.5 కోట్ల లోటు ఏర్పడటం ఆందోళన కలిగిస్తున్నది. ఎస్డీజీ-4లో ఇండియా మిశ్రమ ఫలితాలు సాధించడం గమనార్హం. భారత్ స్కోర్ కొంత మెరుగుపడినప్పటికీ కొన్ని అంశాల్లో ఇంకా వెనుకబడి ఉన్నది. ప్రైమరీ స్కూళ్లకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంలో, ప్రీ-ప్రైమరీ టీచర్ల అర్హతల్లో ముందంజ సాధించినప్పటికీ తొలినాళ్ల శిశువిద్యలో, చూచి చదవడం వంటి విషయాల్లో సమస్యలున్నాయి. లక్ష్యాల సాధనకు మరింత ఉధృతంగా చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఇది నొక్కి చెప్తున్నది. కంప్యూటర్ యుగం నుంచి కృత్రిమమేధలోకి ఎగబాకుతున్న ప్రపంచంలో ఇంకా చదువుకు దూరమైన చిన్నారులు ఉండటం ఏ మాత్రం సమర్థనీయం కాదు. అత్యాధునిక ఆయుధాలతో అతి సూక్ష్మ లక్ష్యాలను సైతం ఛేదించగలుగుతున్న నేటి రోజుల్లో చిన్నారుల భవితవ్యంపై ప్రభావం చూపే విద్యా లక్ష్యాలను చేరుకోకపోవడం క్షంతవ్యం కాదు. చిన్నారులందరికీ ఎలాంటి వివక్షలు లేకుండా చదువు అందుబాటులోకి తేవడం రేపటి భవితకు భరోసా అని చెప్పక తప్పదు.

## పడక గది పచ్చగా..




పడక గది పచ్చగా కళకళలాడాలంటే.. కుండీల్లో మొక్కలను పెంచుకోవాల్సిందే! కాకుంటే.. మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే సూర్యరశ్మి కావాల్సిందే! అలాంటప్పుడు సూర్యరశ్మి అవసరం లేని మొక్కలను ఎంచుకుంటే చాలు. కొన్ని మొక్కలు తక్కువ కాంతిలోనే చక్కగా పెరుగుతాయి. కాబట్టి, బెడ్రూములోనూ వాటిని భేషుగ్గా పెంచుకోవచ్చు.

**ఫిలోడెండ్రాన్ ప్లాంట్ :** గాలిని శుద్ధి చేయడంలో ఈ మొక్క సమర్థంగా పనిచేస్తుంది. కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇల్లు కట్టుకున్నవారికి ఈ మొక్క వరంలాంటిదే! దీన్ని కుండీలో పెంచుకొని.. పడగ గదిలో ఓ మూలన పెట్టేస్తే చాలు. తగినంత సూర్యరశ్మి లేకున్నా.. చక్కగా పెరుగుతుంది. గాలిని శుద్ధి చేస్తుంది. దీన్ని పెంచడం కూడా చాలా సులభం. చీడపీడలు సోకే అవకాశం కూడా ఉండదు. తగినన్ని నీళ్లు పోస్తే సరిపోతుంది.

**సింగోనియం ప్లాంట్ :** దీనికే 'యారోహెడ్' అని పేరు. ఈ మొక్క ఆకులు బాణపు తలల్లా ఉంటాయి. కాబట్టే.. ఆ పేరొచ్చింది. ఇవికూడా సులభంగా పెరుగుతాయి. ఆక్సిజన్‌ను పుష్కలంగా అందిస్తుంది. గాలిని శుద్ధి చేస్తుంది. చిన్నచిన్న కుండీల్లోనూ చక్కగా పెరుగుతాయి. పడక గదికి కొత్త అందాన్ని తీసుకొస్తాయి.

# బనకచర్లతో మళ్లీ జలకుట్రలు



తెలంగాణది ఒడువని ముచ్చట. విలీనంతోనే విస్మరణకు గురైంది. ఉమ్మడి ఏలికల పాలనలో వివక్షకు గురైంది. కండ్లముందు పారుతున్న కృష్ణమ్మ, గోదావరితో గొంతు తడుపుకోలేని దుస్థితి. ఉద్యమ ఆకాంక్షగా నీళ్లు నిలవడమే అందుకు తార్కాణం. స్వరాష్ట్రంలో కేసీఆర్ పదేండ్ల పాలనలో తరలిపోయిన జలాలు మళ్లొచ్చాయి. నదులు బీళ్లను ముద్దాడాయి. మాగాణాలుగా మార్చే యజ్ఞక్రతువు కొనసాగింది. కానీ, నేడు కేంద్ర సర్కారు దన్నుతో మళ్లీ ఉమ్మడి జలకుట్రలకు తెరలేచింది. గోదావరిని కొల్లగొట్టే ఎత్తులకు ఏపీ సిద్ధమైంది. వరదజలాల మాటున కృష్ణాలో చేసిన పన్నాగాలతో గోదావరిలో ప్రణాళికలను రూపకల్పన చేసింది. దానిపేరే గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు. చంద్రబాబు మాటల్లో చెప్పాలంటే ఇది ఏపీకి గేమ్‌చేంజర్. కానీ, తెలంగాణకు మాత్రం చాలా డేంజర్. గోదావరి జలాల్లో ఉమ్మడి ఏపీ వాటా 1,480 టీఎంసీలు. అందులో తెలంగాణ ప్రాంతానికి ఉమ్మడి రాష్ట్ర పాలకులు కేటాయించినవే 968 టీఎంసీలు. కానీ, అన్నీ కాగితాల మీదనే. ఆ మేరకు నీటి వినియోగానికి అనుగుణంగా తెలంగాణ భూభాగంలో ఒక్క భారీ ప్రాజెక్టూ కట్టలేదు. తెలంగాణ సమాజం పోరాటాలు చేస్తే, ప్రజలను మభ్యపెట్టేందుకు నీటిలభ్యత లేని చోట ప్రాజెక్టులను కట్టారు. వాటి పరిస్థితి ఏమంటే 'చూసుక మురువ.. చెప్పుక ఏడువ' అన్నట్లుండె. మొత్తంగా తెలంగాణ ఏర్పడేనాటికి నీటివాటాలో 200 టీఎంసీలను కూడా వినియోగించుకోలేని దీనస్థితి. తెలంగాణ ఇంచు ఇంచుపై అవగాహన కలిగిన, నీటివనరులను ఔపోసన పట్టిన ఉద్యమ నాయకుడు కేసీఆరే రాష్ట్ర సారథిగా బాధ్యతలు చేపట్టడంతో పరిస్థితి మారిపోయింది. ఉమ్మడి పాలకులు చేసిన కుట్రలన్నింటినీ బద్దలు కొట్టేందుకు వజ్రాయుధాన్ని సంధించారు. అదే కాళేశ్వరం ప్రాజెక్టు. గోదావరిపై ఎస్సారెస్పీ దిగువ నుంచి రాష్ట్ర సరిహద్దు వరకు వరుసగా బరాజ్‌ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం.. వాటిని ప్రాజెక్టు కాలువలతో అనుసంధానించడం వంటి బీఆర్ఎస్ సర్కారు అమలుచేసిన బహుముఖ వ్యూహాలతో గోదావరిలో తెలంగాణ నీటి వినియోగ వాటా 500 టీఎంసీలకుపైగా పెరిగింది. అందుకు పంటల దిగుబడే నిలువెత్తు నిదర్శనం. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా మారిన మరుక్షణం నుంచి, ఢిల్లీ పెద్దల దన్నుతో చంద్రబాబు గోదావరిని చెరబట్టే ప్రణాళికలను అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. తెలంగాణ జలహక్కుల కాలరాసేందుకు పూనుకున్నారు. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.80 వేల కోట్లతో గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపట్టడం అందులో భాగమే. ప్రాజెక్టు ద్వారా తొలుత రోజుకు 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల గోదావరి వరద జలాలను పోలవరం డ్యామ్ కుడి కాలువ ద్వారా ప్రకాశం బరాజ్‌కు, అక్కడి నుంచి పల్నాడు జిల్లాలో 150 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించనున్న బొల్లాపల్లి రిజర్వాయర్‌కు, ఆపై పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ దిగువన బనకచర్ల హెడ్‌రెగ్యులేటరీకి మళ్లిస్తారు. తద్వారా పెన్నా బేసిన్‌కు తరలిస్తారు. ఇదీ క్లుప్తంగా జీబీ లింక్ ప్రాజెక్టు ప్రణాళిక.

గోదావరిలో నికర జలాలు అంటే గ్యారెంటీగా వచ్చేవి. వరద జలాలు అంటే రాష్ట్రాలకు కేటాయించిన నికర జలాలు పోగా, అదనంగా దొర్లిపోయే జలాలు. వాస్తవానికి ట్రిబ్యునల్ అవార్డులో ఎక్కడా గోదావరిలో నికర, మిగులు జలాల విభజన లేదు. అందుబాటులోని అన్ని జలాలను కలిపే నీటిలభ్యతను లెక్కగట్టి, ఆ మేరకు బేసిన్ రాష్ట్రాలకు జలాలను ట్రిబ్యునల్ పంపిణీ చేసింది. కానీ, ఏపీ మాత్రం వరద జలాలు అంటూ ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా కొత్తపాట పాడుతున్నది. ఏపీ ఇప్పటికే తన వాటా 512 టీఎంసీలు కాదు, 715 టీఎంసీలని వాదిస్తున్నది. గోదావరిలో తెలంగాణ వాటాను నిరాకరిస్తున్నది. అందుకు అనుగుణంగానే జీబీ లింక్ ప్రాజెక్టు నీటిలభ్యతను ప్రతిపాదించిందంటేనే పరిస్థితి అర్థమవుతున్నది. ఇప్పటికే గోదావరి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని ఏపీ కోరింది. త్వరలోనే దానిపై ఏదో ఒక నిర్ణయం వెలువడే అవకాశమున్నది. ట్రిబ్యునల్ ఏర్పాటుకు ముందే ప్రాజెక్టును చేపట్టి, ఆ తర్వాత చారిత్రక రక్షణ కింద నీటి వాటా కోరాలన్నదే ఏపీ దురుద్దేశం. కృష్ణా బేసిన్‌లో ఏపీ గతంలో ఇలా వాదనలు చేసే జలాలను దక్కించుకుంది కూడా. గోదావరిలోనూ అదే విధానాన్ని అనుసరిస్తున్నదని స్పష్టంగా తెలుస్తున్నది. అదే జరిగితే తెలంగాణ వాటాకు గండి పడే అవకాశముంది. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన 968 టీఎంసీల్లో దాదాపు 830 టీఎంసీల వినియోగానికి కేసీఆర్ సర్కారు ప్రణాళికలను రూపొందించింది. ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది. కేసీఆర్ సర్కారు రూపకల్పన చేసిన ప్రాజెక్టుల్లో ఇప్పటికే చాలా వాటికి అనుమతులు సాధించింది. సమ్మక్కసాగర్, వార్ధాతోపాటు పలు ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉంది. కానీ, అవేవీ రాకముందే జీబీ లింక్ ప్రాజెక్టును ఏపీ చేపట్టడం, కేంద్రం అనుమతులు ఇవ్వడమంటే తెలంగాణ జలహక్కులకు గొడ్డలిపెట్టు లాంటిదే. రేవంత్‌రెడ్డి భుజం మీద తుపాకీ పెట్టి తెలంగాణ నీళ్లను దోచుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఈ కుట్రను ముందే పసిగట్టిన కేసీఆర్ దాన్ని భగ్నం చేసేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావుతో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయించారు. తద్వారా మన నీళ్లను చంద్రబాబు ఏ విధంగా దోచుకుపోతున్నారో, అందుకు రేవంత్‌రెడ్డి ఎలా సహకరిస్తున్నారో తెలంగాణ సమాజానికి పూసగుచ్చినట్టు చెప్పారు. ఇప్పుడు తెలంగాణ సమాజం ముందున్న ఒకే ఒక లక్ష్యం మన నీళ్లను మనం కాపాడుకోవడమే. రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు చంద్రబాబుకు దాసోహమై మన నీళ్లను దోచుకునేందుకు సహకరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజం మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## ధనియాలతో నీళ్లను ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



జశీతీఋఅనవతీ ావవసం ఔషవతీ% ఎ ధనియాలను మనం వంటి ఇంటి మసాలా దినుసులుగా ఎప్పటినుంచో ఉపయోగిస్తున్నాం. అయితే ఆయుర్వేద ప్రకారం ఈ దినుసులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ ధనియాలను ఉపయోగిస్తారు. అలాగే మసాలా వంటకాల్లోనూ వీటిని వాడుతారు. అయితే కేవలం రుచి, వాసనను అందిండమే కాదు, మనకు ఇవి ఆరోగ్య ప్రయోజనాలను కలగజేస్తాయి. ధనియాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలతో తయారు చేసే నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుందని వారు చెబుతున్నారు. ధనియాల నీళ్లను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గిపోతాయి.

**షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌కు..**

ధనియాల నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను బాగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ధనియాల నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. వీటిల్లో క్వర్సెటిన్, టెర్పినైన్, టోకోఫెరాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతాయి. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ధనియాల నీళ్లను తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**ఏ సమయంలో తాగాలి..?**

బరువు తగ్గాలనుకునే వారు, లివర్ వ్యాధులు ఉన్నవారు, చర్మ సమస్యలకు కూడా ధనియాల నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మోకాళ్లు, కీళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ధనియాల నీళ్లను తాగితే మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. ధనియాల నీళ్లను రోజూ ఉదయం పరగడుపునే తాగవచ్చు. లేదా భోజనం చేయడానికి 45 నిమిషాల ముందు తాగాలని ఆయుర్వేదం చెబుతోంది. ధనియాలను రాత్రి పూట నీటిలో నానబెడితే మరుసటి రోజు మొత్తం ఆ నీళ్లను కొద్ది కొద్దిగా కూడా తాగుతూ ఉండవచ్చు.

**ఇలా కూడా చేయవచ్చు..**

ఇక ధనియాల నీళ్లను కేవలం ధనియాలను నానబెట్టి మాత్రమే కాదు, ధనియాలను నీటిలో వేసి మరిగించి కూడా తయారు చేయవచ్చు. ఇలా ఏ రకంగా అయినా సరే ధనియాల నీళ్లను తయారు చేసి తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలు అనేక వ్యాధులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయని అంటున్నారు. అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ధనియాల నీళ్లను తాగకూడదు.

## రోజూ దీన్ని 2 కప్పులు తాగితే చాలు.. చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!



రోజూ ఉదయం నిద్ర లేచిన దగ్గరి నుంచి రాత్రి మళ్లీ నిద్రించే వరకు చాలా మంది టీ, కాఫీలను అధికంగా తాగుతుంటారు. వాతావరణం చల్లగా ఉంటే టీ, కాఫీలు ఇంకా ఎక్కువగా తాగుతారు. అయితే టీ, కాఫీలకు బదులుగా హెర్బల్ టీలను తాగితే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని, దీంతోపాటు టీ, కాఫీ తాగిన ఫీలింగ్ కూడా కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలోనే మనకు తాగేందుకు అనేక రకాల హెర్బల్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కొంబుచా టీ కూడా ఒకటి. టీ, చక్కెర, బ్యాక్టీరియా, ఈస్ట్‌ను కలిపి పులియబెట్టి ఈ టీ పొడిని తయారు చేస్తారు. దీన్నే కొంబుచా టీ అంటారు. ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొంబుచా టీని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వారు అంటున్నారు.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

కొంబుచా టీ అంటే పులియబెట్టబడింది కనుక ఈ టీని సేవిస్తే ప్రోబయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. అంటే ఈ టీ మన జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అజీర్తి తగ్గుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్దకం తగ్గిపోతుంది. విరేచనాలు, ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఐబీఎస్) వంటి సమస్యలు ఉన్నవారు కొంబుచా టీని సేవిస్తుంటే ఉపశమనం లభిస్తుంది. కొంబుచా టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉండడం వల్ల ఈ టీని సేవిస్తుంటే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె జబ్బులు, క్యాన్సర్, వయస్సు మీద పడడం వల్ల వచ్చే జబ్బుల నుంచి రక్షణ పొందవచ్చు.

**లివర్ ఆరోగ్యానికి..**

కొంబుచా టీ లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజూ ఈ టీని తాగుతుంటే అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్ కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో లివర్‌లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య తగ్గుతుంది. లివర్ సంబంధిత వ్యాధులు ఉన్నవారికి ఈ టీ ఎంతగానో మేలు చేస్తుంది. ముఖ్యంగా మద్యం కారణంగా వచ్చిన ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. కొంబుచా టీని తాగితే మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**డయాబెటిస్ ఉంటే..**

ఈ టీని తాగుతుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గిపోతాయి. కొంబుచా టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. కొంబుచా టీని తాగడం వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ టీ బరువును కూడా తగ్గించగలదు. దీన్ని తాగితే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు త్వరగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఈ టీని డైట్‌లో కచ్చితంగా చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇలా కొంబుచా టీని రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఆదిత్య బిర్లా నుంచి సూపర్ టర్మ్ ప్లాన్.. అద్భుతమైన బెనిఫిట్స్..!




హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. ఈ ప్లాన్.. భారతదేశపు విభిన్న ఆర్థిక సేవల దిగ్గజం ఆదిత్య బిర్లా క్యాపిటల్లో భాగమైన ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సరికొత్త ఏబీఎస్ఎల్ఐ సూపర్ టర్మ్ ప్లాన్‌ను ఆవిష్కరించింది. నిర్దిష్ట లక్ష్య ఆధారిత ఆర్థిక భద్రతను అందించడమే కాకుండా, అంతర్గతంగా హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

**సూపర్ టర్మ్ ప్లాన్ అందించే మూడు రకాల కవరేజీ ఆప్షన్లు:** లెవెల్ కవర్ ఇది పాలసీ టర్మ్ అంతటా స్థిరంగా నిర్దిష్ట సమ్ అష్యూర్డ్‌ను అందిస్తుంది. పాలసీదారు మరణానంతరం ఈ మొత్తం ఒకేసారి, లేదా నెలవారీ ఆదాయం రూపంలో, లేదా ఈ రెండింటిని చెల్లిస్తుంది. పెరిగే కవరేజీ దీని ప్రకారం కాలక్రమేణా కవరేజీ పెరుగుతుంది. ఏటా సమ్ అష్యూర్డ్ 5 శాతం చొప్పున (సాధారణ వడ్డీ) పెరుగుతుంది. రిటర్న్ ఆఫ్ ప్రీమియంతో లెవెల్ కవర్: పాలసీ మెచ్యూర్ అయ్యేంత వరకు పాలసీదారు జీవించి ఉన్న పక్షంలో డెత్ బెనిఫిట్‌తో పాటు కట్టిన మొత్తం ప్రీమియంలు 100 శాతం వాపసు ఉంటుంది.

**ప్రయోజనాలు:** సమగ్ర ఆరోగ్య నిర్వహణ: పటిష్టమైన లైఫ్ ప్రొటెక్షన్‌తో పాటు పాలసీ టర్మ్ అంతటా హెల్త్ మేనేజ్‌మెంట్ సర్వీసులు అందించేలా ఈ ప్లాన్ రూపొందించింది. తద్వారా పాలసీదారులు తమ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పిస్తూనే, తమ ఆరోగ్యాన్ని కూడా పర్యవేక్షించుకుంటూ, సంరక్షించుకునేందుకు వీలవుతుంది.

**ఎన్‌హాన్స్‌డ్ లైఫ్ స్టేజ్ ప్రొటెక్షన్:** జీవితకాలంలో వివాహం, పిల్లలు పుట్టడం లేదా గృహ రుణం వంటి సందర్భాలను బట్టి సమ్ అష్యూర్డ్‌ను పెంచుకునేందుకు ఈ ఆప్షన్ ఉపయోగపడుతుంది. ఈ ఆప్షన్‌ను ప్రారంభంలోనే ఎంచుకోవాలి. నిర్దేశిత అర్హతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.

**తక్షణ క్లెయిమ్ చెల్లింపు:** సూపర్ టర్మ్ ప్లాన్ 'ఇన్‌స్టంట్ పేమెంట్ ఆన్ క్లెయిమ్ ఇంటిమేషన్' సదుపాయాన్ని అందిస్తుంది. దీని ద్వారా క్లెయిమ్ నమోదైన ఒక పని దినంలోగా నిర్దిష్ట మొత్తం చెల్లించబడుతుంది.

**డెత్ బెనిఫిట్స్:** పాలసీదారులు ప్రారంభంలోనే మూడు పే-అవుట్ ఆప్షన్లు అంటే ఏకమొత్తం, నెలవారీగా సమాన స్థాయిలో ఆదాయం, లేదా ఈ రెండింటి (ఇన్‌కం ప్లస్ లంప్సమ్)ను ఎంచుకోవచ్చు.

**వాయిదాలలో ప్రయోజనాలు:** అదనంగా స్టాజర్డ్ డెత్ బెనిఫిట్ ఆప్షన్‌తో నామినీ ఐదేళ్ల వ్యవధిలో బెనిఫిట్స్‌ను నెలవారీ వాయిదాల రూపంలో కూడా పొందవచ్చు.

**ఇన్‌కం బెనిఫిట్ కమ్యుటేషన్:** ఈ ప్లాన్‌లో కమ్యుటేషన్ ఆఫ్ ఇన్‌కం బెనిఫిట్ కూడా ఉంది. ఇన్‌కం బెనిఫిట్ అందుకునే వ్యవధిలో ఎప్పుడైనా సరే నెలవారీ ఆదాయ చెల్లింపులను ఏకమొత్తం కింద మార్చుకునేందుకు నామినీకి వెసులుబాటు ఉంటుంది. ఈ ప్లాన్ గురించి ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎండీ అండ్ సీఈవో మిస్టర్. కమలేష్ రావు మాట్లాడుతూ.. దీర్ఘకాలిక భద్రత, నిశ్చింతను కలిగించే బీమా పథకాలతో వ్యక్తులు, కుటుంబాలకు సాధికారత కల్పించేందుకు కట్టుబడి ఉన్నారు. సరళతరమైన కవరేజీ, పూర్తి స్థాయిలో హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలు, క్రిటికల్ ఇల్‌నెస్, వైకల్యం సహా జీవితపు అనిశ్చితుల నుంచి కూడా భద్రతను అందించేలా సూపర్ టర్మ్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు.

# కోట్లాది మంది సభ్యులను హెచ్చరించిన ఈపీఎఫ్‌వో.. ఎందుకో తెలుసా




పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.. (ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్) తన సభ్యులను థర్డ్ పార్టీ ఏజెంట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఖాతాకు సంబంధించిన చాలా ముఖ్యమైన, ప్రైవసీ సమాచారాన్ని మరే ఇతర వ్యక్తితోనూ పంచుకోవాల్సిన అవసరం లేదని సూచించింది. దీని వల్ల ఎలాంటి ప్రమాదం, మోసాన్ని నివారించవచ్చని తెలిపింది. తమ పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. లో వివిధ ప్రైవేట్, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు లేదా మాజీ ఉద్యోగులు 7 కోట్లకు పైగా సభ్యులు ఉన్నారు. ఈపీఎఫ్‌వో ప్రకటన ప్రకారం.. అనేక సైబర్ కేఫ్ ఆపరేటర్లు లేదా ఫిన్‌టెక్ కంపెనీలు అధికారికంగా పూర్తిగా ఉచిత సేవలకు సభ్యుల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. చాలా సందర్భాలలో ఈ ఆపరేటర్లు ఆన్‌లైన్ ఫిర్యాదు ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగిస్తారు. దీనిని ఏ సభ్యుడు అయినా ఉచితంగా ఉపయోగించవచ్చు. ఈపీఎఫ్‌వో సంబంధిత సేవల కోసం థర్డ్ పార్టీ కంపెనీలు లేదా ఏజెంట్లను సందర్శించడం లేదా సంప్రదించకుండా సంబంధిత వారిని హెచ్చరిస్తున్నట్లు పేర్కొంది. ఎందుకంటే ఇది వారి ఆర్థిక డేటాను బహిరంగపరచవచ్చు. అలాగే, సంస్థలకు అధికారం ఇవ్వదు. క్లెయిమ్ దాఖలు, బదిలీలు, కేవైసీ అప్‌డేట్, ఫిర్యాదుల ప్రక్రియతో సహా అన్ని ఈపీఎఫ్‌వో సేవలు పూర్తిగా ఉచితం. సులభంగా అందుబాటులో ఉండే ఈ సేవల కోసం థర్డ్‌పార్టీ ఏజెంట్లకు లేదా సైబర్ కేఫ్‌లకు ఎటువంటి రుసుము చెల్లించవద్దని సభ్యులను ఈపీఎఫ్‌వో కోరింది. సహాయం కోసం, సభ్యులు అధికారిక వెబ్‌సైట్ లో జాబితా చేయబడిన ప్రాంతీయ కార్యాలయాలలో ఈపీఎఫ్‌వో హెల్ప్‌లైన్‌లు లేదా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లను లను కూడా సంప్రదించవచ్చని తెలిపింది. కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం.. బలమైన ఫిర్యాదు, పర్యవేక్షణ, పరిష్కార వ్యవస్థను కలిగి ఉంది. దీనిలో సభ్యుల ఫిర్యాదులను (సెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) లేదా (గ్రీవెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసి, వాటిని సకాలంలో పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలోలో మొత్తం 16,01,202 ఫిర్యాదులు మరియు లో 1,74,328 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో 98 శాతం ఫిర్యాదులను కాలపరిమితిలోపు పరిష్కరించారు.

# కేంద్రం కీలక నిర్ణయం.. కొత్త ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు



దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. వేడి ప్రాంతాలలో.. ఎయిర్ కండిషనర్లు చాలా విద్యుత్తును వినియోగిస్తాయి. వేడి ప్రాంతాలలో ప్రజలు తమని 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు సెట్ చేసుకోవచ్చు. చల్లని ప్రాంతాలలో ప్రజలు తమ ని 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువకు సెట్ చేసుకోవచ్చు. దీనివల్ల విద్యుత్ ఆదా అవుతుంది. సాధారణంగా 23-24 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఒక వ్యక్తికి అనుకూలంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎయిర్ కండిషనింగ్ నిబంధనలను రూపొందించాలని యోచిస్తోంది. దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. అంటే నుండి కనిష్ట ఉష్ణోగ్రత 20 డిగ్రీల సెల్సియస్, గరిష్ట ఉష్ణోగ్రత 28 డిగ్రీల సెల్సియస్. మీరు 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతను పొందలేరు. అదేవిధంగా మీరు 28 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతను పెంచలేరు. కేంద్ర ప్రభుత్వం అలాంటి నియమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

**కొన్ని దేశాలు ఇలాంటి నియమాలు:** అమెరికా, స్పెయిన్, జపాన్, సింగపూర్, ఆస్ట్రేలియా మొదలైన కొన్ని దేశాలలో ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు అమలులో ఉన్నాయి. జపాన్‌లో ప్రభుత్వ భవనాలు 28 డిగ్రీల సెల్సియస్‌గా ప్రమాణీకరించారు. అమెరికాలో ఇళ్లలో ఏసీ ఉష్ణోగ్రతలను 26 డిగ్రీల సెల్సియస్‌గా సెట్ చేయాలని సిఫార్సు చేయబడింది. అయితే ఇది తప్పనిసరి కాదు. సింగపూర్, ఆస్ట్రేలియాలలో ఏసీని 24 నుండి 26 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచాలని మార్గదర్శకం. స్పెయిన్‌లో కొంత ఆసక్తికరమైన నియమం ఉంది. ఇక్కడ వేసవిలో ఏసీ ఉష్ణోగ్రతను 27 డిగ్రీల కంటే తక్కువగా సెట్ చేయకూడదు. శీతాకాలంలో ఏసీ ఉష్ణోగ్రత 19 డిగ్రీల కంటే ఎక్కువగా ఉండకూడదు.

**ఎంత విద్యుత్తు ఆదా అవుతుంది?**

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రకారం.. ఏసీ ఉష్ణోగ్రతను 20-24 డిగ్రీల సెల్సియస్‌కు సెట్ చేయడం వల్ల 26 శాతం విద్యుత్ ఆదా చేయవచ్చు. ఉష్ణోగ్రత పెరిగిన ప్రతి డిగ్రీకి విద్యుత్ పొదుపు 6 శాతం పెరుగుతుందని చెబుతున్నారు.

# ప్రణాళికతో మెరుగుదల సాధ్యం.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడం చాలా సింపుల్

ఆర్థిక నిర్ణయాలు చిన్నవైనా, పెద్దవైనా తరచూ ఒక కీలకమైన అంశం మీద ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. అయితే బ్యాంకులు ఇటీవల క్రెడిట్ స్కోర్ ఆధారంగా రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రెడిట్ స్కోర్ మెరుగుదల నిపుణులు చెప్పే టిప్స్‌ను ఓ సారి తెలుసుకుందాం. ఒక వ్యక్తి డబ్బు నిర్వహణ, క్రెడిట్ నిర్వహణ, ఖర్చు తనిఖీ వంటి అంశాలపై ఆధారపడి క్రెడిట్ స్కోర్ ఉంటుంది. అయితే క్రెడిట్ స్కోర్‌పై ప్రజలకు అవగాహన పెరుగుతున్నా కొన్ని తప్పుల వల్ల స్కోర్ గణనీయంగా పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్ స్కోరు అనేది కేవలం ఒక సంఖ్య కాదని, రుణగ్రహీత క్రెడిట్ ప్రవర్తన, తిరిగి చెల్లించే అలవాట్లతో పాటు మొత్తం ఆర్థిక విశ్వసనీయతను సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు ఆర్థిక విశ్వసనీయతకు ఒక స్నాప్‌షాట్‌ను అందిస్తున్నప్పటికీ అవి మీరు ఆర్థికంగా అప్రమత్తంగా ఉండటానికి, మీ స్టేటస్ గురించి తెలుసుకోవడంలో సహాయపడే సాధనంగా కూడా పనిచేస్తాయి. క్రెడిట్ విలువను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకోవడం ప్రారంభం మాత్రమే, ఆ జ్ఞానం రోజువారీ ఆర్థిక నిర్ణయాలలో ఎలా వర్తింపజేయాలనే విషయం చాలా మందికి తెలియదు. కొత్త క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ను అంచనా వేయడం, రుణం కోసం ప్రణాళిక వేయడం లేదా నెలవారీ ఖర్చులను నిర్వహించడం వంటి వాటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. బలమైన క్రెడిట్ ప్రొఫైల్, ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్ స్థిరమైన క్రెడిట్ క్రమశిక్షణ ద్వారా నిర్మితమవుతాయి. సకాలంలో, పూర్తిగా బకాయిలను చెల్లించడం అనేది ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించాలని సూచిస్తున్నారు. అలాగే సకాలంలో చెల్లింపులు రుణదాతలకు విశ్వసనీయతను సూచిస్తాయి. భవిష్యత్తులో మెరుగైన క్రెడిట్ సౌకర్యాలకు మార్గం సుగమం చేస్తాయి.




క్రెడిట్ స్కోర్ ఎడ్యుకేషన్ కూడా చురుకైన క్రెడిట్ నిర్వహణను ప్రోత్సహిస్తుంది. క్రెడిట్ నివేదికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా వ్యత్యాసాలను గుర్తించవచ్చు. అలాగే వారి పురోగతిని ట్రాక్ చేయవచ్చు. దేశవ్యాప్తంగా క్రెడిట్ యాక్సెస్ విస్తరిస్తున్నందున ఆర్థిక అవగాహనను బలోపేతం చేయడానికి సంబంధించిన ప్రాముఖ్యత కూడా పెరుగుతుంది. దీనికి ప్రతిస్పందనగా, క్రెడిట్ బ్యూరోలు, రుణదాతలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఆర్థిక సమాచారాన్ని సరళీకృతం చేయడానికి, బాధ్యతాయుతమైన రుణాలను ప్రోత్సహించడానికి మరియు క్రెడిట్ నివేదికలను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నాయి.

## సిమెంట్ గిరాకీ తగ్గొచ్చు..

# డిమాండ్‌పై వర్షాల ప్రభావం




రుతుపవనాల కదలికలతో ఈసారి వర్షాకాలం ముందుగానే రావడం వల్ల మార్కెట్‌లో సిమెంట్ గిరాకీ ప్రభావితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇండియా రేటింగ్స్ చెప్తున్నది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) సిమెంట్ డిమాండ్ దాదాపు 75 శాతానికి పరిమితమైందని, అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2023-24) ఇది 77 శాతంగా ఉన్నదని గుర్తుచేస్తున్నది. ఈ క్రమంలో వర్షాల ప్రభావంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) కూడా సిమెంట్ గిరాకీ సన్నగిల్లే వీలుందని అంటున్నది.

**అధిక సరఫరాతో..**

మార్కెట్‌లోకి డిమాండ్‌కు మించి సిమెంట్ సరఫరా కావడంతో దేశంలోని దక్షిణాది రాష్ర్టాల్లో సిమెంట్ ధరలు కొంతమేర పడిపోయినట్టు వ్యాపార, పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. తూర్పు రాష్ర్టాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నట్టు తేలింది. సహజంగానే వర్షాలు పడితే నిర్మాణ పనులు ఆగిపోతాయి. ఇండ్లు, ఇతర ప్రాజెక్టులు నిలిచిపోతాయి. దీంతో వర్షాకాలంలో ఎప్పుడైనా సిమెంట్‌కు గిరాకీ తక్కువే. అయితే ఈ ఏడాది వర్షాకాలం ముందుగానే వచ్చింది. మే నెలలోనే చాలాచోట్ల వర్షాలు విస్తారంగా పడటం మొదలైంది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో అమ్మకాలు తగ్గిపోయాయి. దీనికితోడు కంపెనీలు ఉత్పత్తిని పెద్ద ఎత్తున మార్కెట్‌లోకి తీసుకురావడంతో రేట్లు కూడా పడిపోయినట్టు చెప్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో 5 నుంచి 6 శాతానికే వృద్ధిరేటు పరిమితమైంది. 2020-21 కరోనా సమయంలో తర్వాత ఈ స్థాయి వృద్ధి కనిపించడం ఇదే.

# ఎంఎస్‌ఎంఈ పాలసీ హుళక్కే!



**ముందుకు కదలని మార్గదర్శకాల ఫైలు**

**సచివాలయం నుంచి పరిశ్రమల శాఖకు తిరిగొచ్చిన వైనం**

**రాయితీలకు రేవంత్ సర్కారు మంగళం?**

**కనీస ప్రోత్సాహకాలూ కల్పించలేని దుస్థితి**

రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్‌ఎంఈ)లకు సంబంధించిన కొత్త పాలసీని అమలు చేయకుండా ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను డైలమాలోకి నెట్టింది. ఎంఎస్‌ఎంఈ-2024 పాలసీ మార్గదర్శకాల ఫైలును సచివాలయం నుంచి తిరుగు టపాలో మళ్లీ పరిశ్రమల శాఖకే చేరింది. గతంలో బీఆర్‌ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన 'టీఎస్-ఐపాస్' చట్టంలోని అంశాలనే స్వల్ప మార్పులతో కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీలో చేర్చారు. ఇది అమల్లోకి రావాలంటే ప్రభుత్వం తగిన మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులివ్వాలి. కానీ 8 నెలలు దాటినా కాలేదు.

**ఉద్దేశపూర్వక జాప్యమే?**

ఎంఎస్‌ఎంఈ పాలసీని అమలు చేస్తే పరిశ్రమలకు అనుమతులు, సబ్సిడీలు ఇవ్వాల్సి వస్తుంది. అందుకే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆ పాలసీని జాప్యం చేస్తున్నట్టు కనిపిస్తున్నది. నిధుల కొరత వల్ల పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పించే పరిస్థితి లేనందునే ఈ విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం.. రూ.3 లక్షల్లోపు పెట్టుబడితో చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపారాలు పెట్టుకునేవారికి 'యువ వికాసం' పథకం కింద 60 నుంచి 80% వరకు రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. అలా ఆ పథకాన్ని కొంత కాలంపాటు అమలు చేసి ఎంఎస్‌ఎంఈ పాలసీని ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించబోతున్నదని, అందుకే మార్గదర్శకాల ఫైలులో పురోగతి లేదన్న ప్రచారం జరుగుతున్నది. కానీ యువ వికాసానికి, ఎంఎస్‌ఎంఈ పాలసీకి చాలా తేడా ఉన్నది. ప్రభుత్వం ఈ రెండింటికీ ముడిపెట్టి పారిశ్రామిక రాయితీల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని పలువురు విమర్శిస్తున్నారు.

**పడకేసిన పరిశ్రమల శాఖ**

దేశంలో ఏర్పాటయ్యే పరిశ్రమల్లో 95 శాతానికిపైగా రూ.10 కోట్లలోపు పెట్టుబడితో కూడిన ఎంఎస్‌ఎంఈలే. రాష్ట్రంలో ఇలాంటి పరిశ్రమల ఏర్పాటుకు టీజీఐఐసీతోపాటు పరిశ్రమల శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. భారీ పరిశ్రమలకు క్యాబినెట్ ద్వారా అనుమతులు మంజూరవుతాయి. కాగా, కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీకి మార్గదర్శకాలు వచ్చేదాకా ప్రస్తుత పాలసీనే కొనసాగించాల్సి ఉంటుంది. అయినప్పటికీ పాత పాలసీకి అనుగుణంగా అనుమతులు ఇవ్వడాన్ని పరిశ్రమల శాఖ అధికారులు నిలిపివేశారు. ప్రోత్సాహకాల్లో చేసిన మార్పులనే కారణంగా చూపుతున్నారు.

**దీంతో పరిశ్రమల శాఖకు పనిలేకుండా పోయింది.**

టీ-ఐడియా' పథకం కింద తయారీ సంస్థలకు మూలధన పెట్టుబడిలో కనీస రాయితీ 25%, గరిష్ఠ రాయితీ రూ.30 లక్షలు.

మహిళల యాజమాన్యంలోని ఎంఎస్‌ఎంఈలకు 20% అదనపు రాయితీ, గరిష్ఠ రాయితీ రూ.20 లక్షలు.

ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు. 20% ఎంఎస్‌ఎంఈలకు కేటాయింపు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తీసుకునే బ్యాంక్ రుణాలకు ప్రభుత్వమే పూచీకత్తు.

'టీ-ప్రైడ్' పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు 50% రాయితీ. గరిష్ఠ రాయితీ పరిమితి కోటి రూపాయలకి పెంపు.

## ఆన్‌లైన్ ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్..

# ఈ చిట్కాలు పాటించాల్సిందే..!



ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలు దేశంలో పొదుపును పెంచుకోవడానికి నమ్మదగిన మార్గంగా ఉంటుంది. ఎఫ్‌డీ ద్వారా ముందుగా నిర్ణయించిన వడ్డీ రేటుతో నిర్ణీత వ్యవధిలో సొమ్మును డిపాజిట్ చేస్తూ ఉంటూ ఉంటారు. ఎఫ్‌డీ చేయాలంటే కచ్చితంగా బ్యాంకుకు వెళ్లాలని అందరూ అనుకుంటూ ఉంటారు. అయితే ఆన్‌లైన్ ద్వారా ఎఫ్‌డీ ఖాతా తీసుకోవచ్చని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు సురక్షితమైన, అత్యంత ప్రభావవంతమైన పొదుపు ఎంపికల్లో ఒకటిగా పరిగణిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ మెచ్యూర్ అయిన తర్వాత కాంపౌండ్ వడ్డీతో పాటు అసలు మొత్తాన్ని ఇస్తారు. ఇంట్లో నుంచే ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఖాతా తెరవచ్చని నిపుణుల చెబుతున్నారు. అయితే ఇలా ఖాతా తెరిచే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎఫ్‌డీ తెరవడానికి ముందు, వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో వడ్డీ రేట్ల గురించి తెలుసకోవాలి. ముఖ్యంగా మెచ్యూరిటీ సమయంపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు ఇప్పటికే కస్టమర్ అయితే మీ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వాలి. కొత్త వినియోగదారులు వ్యక్తిగత వివరాలను అందించడం ద్వారా, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి ఖాతాను సృష్టించుకోవాలి. బ్యాంక్ వెబ్‌సైట్ లేదా యాప్‌ని సందర్శించండి, మీ వివరాలు, డాక్యుమెంట్స్ సమర్పించి కొత్త ఖాతాను తెరవాలి. వీడియో ద్వారా కేవైసీ పూర్తి చేయాలి. లాగిన్ అయిన తర్వాత బ్యాంక్ డాష్‌బోర్డ్‌లో "ఫిక్సెడ్ డిపాజిట్" లేదా "డిజిటల్ ఎఫ్‌డీ" విభాగాన్ని గుర్తించాలి. మీరు తెరవాలనుకుంటున్న ఎఫ్‌డీ రకాన్ని బట్టి క్యుములేటివ్, నాన్-క్యుములేటివ్ లేదా పన్ను ఆదా వంటి ఎంపికలను ఎంచుకోవాలి. మీ ఆధార్ నంబర్, పాన్, నామినీ సమాచారం, మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న మొత్తం వంటి అవసరమైన వివరాలను నమోదు చేయాలి. మీ వివరాలను ధృవీకరించిన తర్వాత నెట్ బ్యాంకింగ్, యూపీఐ లేదా ఏదైనా ఇతర మద్దతు ఉన్న ఆన్‌లైన్ పద్ధతి ద్వారా చెల్లింపు చేయాలి. పూర్తయిన తర్వాత మీ ఎఫ్‌డీ అధికారికంగా బుక్ చేస్తారు. అయితే ఎఫ్‌డీ దరఖాస్తును పూర్తి చేసే ముందు నిబంధనలు, షరతులను సమీక్షించాలి. ముందస్తు ఉపసంహరణ జరిమానాలు, వడ్డీ చెల్లింపు ఫ్రీక్వెన్సీ, పునరుద్ధరణ ప్రత్యామ్నాయాలపై శ్రద్ధ వహించాలని నిపుణులు చెబుతున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 20 - 06 - 2025

## కన్నప్పతో ఎంట్రీ... జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకం!




మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న చిత్రం కన్నప్ప. ఈ సినిమాకు ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న కన్నప్ప జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. ఆడియన్స్‌లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. రిలీజ్ తేదీ దగ్గర పడడంతో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. తాజాగా మంచు విష్ణు తన కుమారుడి వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. తన కుమారుడు అవ్రామ్ కన్నప్ప మూవీతో అరంగేట్రం చేయడం సంతోషంగా ఉందంటూ మంచు విష్ణు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. తను సెట్‌లోకి రావడం, మాటలు చెప్పడం, ఈ డ్రీమ్ ప్రాజెక్ట్‌లో నటించడం నా జీవితంలో అత్యంత భావోద్వేగ క్షణాల్లో ఒకటని తెలిపారు. ఒక తండ్రిగా నేను ఒకప్పుడు కలలు కన్న అదే ఆకాశం కింద మన బిడ్డ ప్రకాశించడం చూస్తే అంతకు మించింది ఏదీ ఉండదు..ఇది కేవలం అరంగేట్రం కాదు. ఇది జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకమని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. మీరు ఎల్లప్పుడూ నాకు ఇచ్చిన అదే ప్రేమ, ఆశీర్వాదాలతో మీరందరూ నా కుమారుడిపై కూడా చూపిస్తారని నేను ఆశిస్తున్నా.. అవ్రమ్ ప్రయాణం ప్రారంభం.. అది కన్నప్పతో మొదలు కావడం చాలా సంతోషంగా ఉందంటూ మంచు విష్ణు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా.. కన్నప్పలో రెబల్ స్టార్ ప్రభాస్ కూడా నటించారు. ట్వంటీ ఫోర్ ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మించారు. ఈ సినిమాలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి అగ్రతారలు నటించారు. వీరితో పాటు అర్పిత్ రాంకా, బ్రహ్మానందం, సప్తగిరి, ముఖేష్ రిషి, మధుబాల, ఐశ్వర్య భాస్కరన్, బ్రహ్మాజీ, దేవరాజ్, రఘు బాబు, శివ బాలాజీ కీలక పాత్రల్లో మెప్పించారు. కాగా.. ఈ సినిమాను ఇటీవలే సూపర్ స్టార్ రజినీకాంత్ వీక్షించారు. అద్భుతంగా ఉందంటూ కొనియాడారు.




## 'హరిహర వీరమల్లు'కి పోటిగా వస్తున్న విజయ్ 'కింగ్‌డమ్'.!

రౌడీ హీరో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. గత నెల మే 30న విడుదల కావాల్సి ఉన్న ఈ చిత్రం పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు వస్తుదంటూ పోస్ట్ పోన్ చేసుకున్నారు మేకర్స్ కానీ.. ఈ తేదీకి వీరమల్లు కూడా రాకపోవడంతో తేదీ వృధాగా పోయింది. ఆ తర్వాత ఇండియా పాకిస్థాన్ మధ్య పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో ఈ సినిమాను జూలై 04న తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. అయితే ఈ తేదీ కూడా క్యాన్సిల్ అవ్వడంతో తాజాగా మరో డేట్ ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఈ సినిమాను జూలై 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే కింగ్‌డమ్ వచ్చే కంటే ఒకరోజే ముందే వీరమల్లు రాబోతుంది. హరిహర వీరమల్లుని జూలై 24న విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే రెండు సినిమాలకు గట్టి పోటి ఉండబోతుందని సమాచారం. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్‌ను హైదరాబాద్, విశాఖపట్నం, కేరళ, శ్రీలంకలో చిత్రీకరించినట్లు సమాచారం.

## కీరవాణి నుంచి భీమ్స్ చేతికి విశ్వంభర?




తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో విశ్వంభర ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌కి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాకు సంబంధించి షూటింగ్ పరంగా ప్రస్తుతం స్పెషల్ సాంగ్ ఒక్కటే బ్యాలన్స్ ఉందని సమాచారం. అయితే ఈ సాంగ్ ఇంకా ఒకే కాలేదని.. కీరవాణి సంగీతం అందించిన సాంగ్ చిరుకి నచ్చలేదని.. అందుకే.. కొత్త సంగీత దర్శకుడు భీమ్స్‌తో చిత్రయూనిట్ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి చిత్రబృందం అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.



## వెండిమబ్బులలో అందాల జాబిలమ్మ

తెలుగు సినీరంగంలో హిట్స్ అందుకున్నప్పటికీ అవకాశాలు అందుకోని హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్. ఈ అమ్మడు నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యాయి. కానీ ఇప్పటికీ ఈ బ్యూటీకి సరైన ఆఫర్స్ రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తెలుగులో తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది ప్రగ్యా జైస్వాల్. అందం, అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసిన ప్రగ్యా.. ఇప్పటివరకు సరైన బ్రేక్ అందుకోలేదు. అంతేకాదు.. స్టార్ హీరోల సరసన నటించినప్పటికీ ఈ బ్యూటీకి అంతగా క్రేజ్ రాలేదు. తెలుగులో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోలతోపాటు పలువురు స్టార్స్ సరసన నటించిన ప్రగ్యా.. ఇప్పుడు ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. తాజాగా ఆమె ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన కంచె సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. కంచె సినిమాలో తన నటనకుగానూ ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. అలాగే బాలకృష్ణ నటించిన అఖండ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో తన నటనకు ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు వస్తాయి అనుకున్నారు. కానీ ఆ అదృష్టం ఆమెకు కలిసిరాలేదు. ఈ సినిమా తర్వాత ప్రగ్యాకు అంతగా ఆఫర్స్ అంతగా రాలేదు. ప్రస్తుతం బాలయ్య నటిస్తోన్న అఖండ సీక్వెల్ అఖండ 2లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఆమె సిల్వర్ చీరలో అందమైన జాబిలమ్మగా మెరిసిపోతుంది. వెండిమబ్బులలో మెరిసిన వెన్నెలమ్మగా కనిపిస్తుంది. ప్రగ్యా జైస్వాల్.. మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదివింది. సింబయాసిస్ యూనివర్సిటీలో చదువుతున్న రోజుల్లోనే అందాల పోటీలలో పాల్గొంది. మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ప్రగ్యా జైస్వాల్ ఫెమినా మిస్ ఇండియ 2008లో పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్ టైటిల్ గెలుచుకుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332